
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
శుక్రవారం 4 ఆగస్టు 2017 | 20



11



ఆనవాయితే ఆయువుగా

సంప్రదాయానికి అద్దం పట్టేలా గిరిపుత్రులు తమ పండుగలను అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటున్నారు. ఆచారం ప్రకారం పూజలు చేస్తూ.. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కుల దేవతలను వేడుకుంటారు. ఆనవాయితే ఆయువుగా.. సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తున్న గిరిపుత్రుల పండుగలపై ఆంధ్రజ్యోతి స్పెషల్ స్టోరీ..

భక్తిశ్రద్ధలతో గిరిపుత్రులు పండుగలు

పేద, ధనిక తారతమ్యం లేని జీవనం

ఆచార, సంప్రదాయాలే ఆయువుగా...

అందరూ సంతోషంగా ఉండాలని కుల దేవతలకు వేడుకోలు

పదిరోజుల్లో ఫైనల్

- కొత్త కలెక్టరేట్‌పై సీఎం, సీఎస్‌లదే తుది నిర్ణయం
- పరిశీలనలో పలు స్థలాలు..
- ఔటర్‌కు సమీపంలో స్థలం ఎంపిక
- మరో పదిరోజుల్లో రానున్న స్పష్టత
- కలెక్టరేట్ ఏర్పాటు విషయంలో రెండుగా చీలిన అధికార పార్టీ

కొత్త కలెక్టరేట్ ఏర్పాటు త్వరలోనే తేలిపోనుంది. మరో పదిరోజుల్లో దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. కలెక్టరేట్‌ను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలంటే తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నేతలు పట్టుబడుతున్నారు. ఇప్పటికే ఈ విషయంలో అధికార పార్టీ నేతలు రెండుగా చీలిపోయారు. ఈ నేపథ్యంలో అధికారులు తుది నిర్ణయాన్ని సీఎం, సీఎస్‌లకే వదిలేశారు.



వార్త 7లో...

సుడిగుండంలో.. సూడాన్ విద్యార్థులు

- వర్ణనాతీతంగా దక్షిణ సూడాన్ విద్యార్థుల యాతన
- అక్కడి ప్రభుత్వ సంక్షోభంతో ఆగిన సాయం
- ఆర్థిక ఇబ్బందులతో సతమతం
- కష్టాల్లో ఉన్న విద్యార్థులకు టీ-సర్కార్ ఆపన్న హస్తం

10



సూడాన్ విద్యార్థులు

ఉన్నత చదువుల కోసం ఉన్న దేశాన్ని విడిచి భారత్‌కు వచ్చి విద్యను కొనసాగిస్తున్న దక్షిణ సూడాన్ విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చదువు కొనసాగించలేక, సొంత దేశానికి వెళ్లలేక క్షోభను అనుభవిస్తున్నారు. గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న దక్షిణ సూడాన్ విద్యార్థుల స్థితిగతులపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

ఇండస్ట్రియల్ హబ్‌గా 'మహేశ్వరం'

- రూ.667 కోట్లతో ఎలక్ట్రానిక్ క్లస్టర్
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- టీఎస్ - ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపన సులభతరం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

20లో



పరిశ్రమ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్, మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల

ఓఆర్ఆర్ చుట్టూ.. సైకిల్ ట్రాక్



- మంత్రి కేటీఆర్ ఆదేశాలతో కొత్త ప్రతిపాదనలు
- నార్సింగ్ - కొల్లూరు మార్గంలో 24 కి.మీ మేర సైకిల్ ట్రాక్
- క్షేత్రస్థాయి పరిశీలనలో హెచ్ఎండీఏ అధికారులు

హైదరాబాద్ మహానగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్ది.. ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందిన నగరంగా నిలిపేందుకు హెచ్ఎండీఏ ఎప్పటికప్పుడు సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. నగరానికి మణిహారంలా మారిన ఔటర్ రింగురోడ్డు చుట్టూ అంతర్జాతీయ ప్రమాణాలతో సైక్లింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. సైకిల్ సవారీతో కాలుష్యానికి కొంత మేరకు చెక్ పెట్టడమే కాకుండా నగరవాసులకు ఊబకాయం నుంచి ఉపశమనం పొందే అవకాశం ఉంది.

7



సైక్లింగ్ ట్రాక్

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

పరిశ్రమలతో 'ఉపాధి' బాట

- 'టీఎస్- ఐపాస్'తో 321 పరిశ్రమలు
- రూ.11.68 కోట్లు పెట్టుబడి, 10,850 మందికి ఉపాధి
- రూ.21 కోట్లతో సెల్‌ఫోన్ల విడిభాగాల తయారీ ఏర్పాటు
- జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరక్టర్ రాజేశ్వర్‌రెడ్డి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) :



నూతన పారిశ్రామిక విధానంలో టీఎస్-ఐపాస్ వచ్చాక జిల్లాలో రూ.11.68 కోట్లు పెట్టుబడితో 321 పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఈ పరి శ్రమల ద్వారా 10,850 మందికి ఉపాధి పొందుతున్నారు. అందులో రూ.130 కోట్ల పెట్టుబడితో 73 సూక్ష్మ పరిశ్రమలు వచ్చాయి. దీని ద్వారా 584 మంది ఉపాధి పొందుతున్నారు. రూ. 522 కోట్ల పెట్టుబడితో 171 చిన్న తరహా పరిశ్రమలు స్థాపించగా, 2394 మంది నిరుద్యోగులు ఉపాధి పొందు తున్నారు. రూ. 197 కోట్లతో 17 మధ్యతరహా పరిశ్రమలు ఏర్పడ్డాయి. వీటిలో 1870 మంది ఉపాధి పొందుతున్నారు. అదే విధంగా రూ.1470 కోట్లతో పెద్ద తరహా పరిశ్రమల స్థాపన జరిగింది. మొత్తం 6090 మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. రూ.200 కోట్ల పెట్టుబడితో 31 మెగా ప్రాజెక్టులు ఏర్పాటు చేయటం జరిగింది. వేయి మందికి పైగా నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు విదేశీలు ముందుకు వస్తున్నారు. హైదరాబాద్‌కు దగ్గరగా ఉండటంతో పాటు విద్యుత్, రోడ్లు, ఇక్కడ కావాల్సిన పనివాళ్లు (స్కిల్స్ వర్కర్స్) అందుబాటులో ఉండటంతో పరిశ్రమల స్థాపనకై ఆసక్తిని చూపుతున్నారు. కొత్తూరులో నాట్కో ఫార్మలిమిటెడ్ యూనిట్ విస్తరణకు కోసం అనుమతులు కోరటం జరిగింది. రూ.183 కోట్లతో రిసర్చ్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే మహేశ్వరం పరిధిలోని రావిర్యాలలో రూ.46 కోట్లతో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయనున్నారు. అలాగే రెడ్యూసీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 200 కోట్లతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. మహేశ్వరం మండలంలో మైక్రోమాక్స్ రూ.21 కోట్ల పెట్టుబడితో సెల్‌ఫోన్ల విడిబాగాల తయారీని ఏర్పాటు చేసింది. ఉద్యోగాల్లో 86శాతం స్థానికులకు ప్రాధాన్యతనిచ్చారు. కొత్తూరులో రూ.990 కోట్లతో పీఎన్‌జీ ప్రాజెక్టును నెలకొల్పారు. సర్ఫ్, శాంపోల తయారీ చేస్తున్నారు. అలాగే శ్రీనాథ్ రోటో ప్యాక్ పరిశ్రమను నెలకొల్పటం జరిగింది. రూ.260 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమలో ప్రస్తుతం 400 మంది ఉపాధి పొందుతున్నారు. ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆదిభట్లలో మెగా టాటా లాక్సిమార్టిన్ పరిశ్రమను 3 యూనిట్లుగా ఏర్పాటు చేస్తున్నారు.

తలకొండపల్లి, ఆమనగల్లు, కడ్తాల ప్రాంతాల్లో పలుగురాళ్లు ఎక్కువగా ఉన్నాయి. 12స్మూక్ష యూనిట్లు ఏర్పాటు చేసేందుకు అనుమతులను కోరటం జరిగింది. కొత్తూరు, నంది గామ, ఫరూక్‌నగర్ ప్రాంతాల్లో కేక్ క్రీముల తయారీ పరిశ్రమలు ఏర్పాట య్యాయి. నందిగామలో రూ.10కోట్లతో ఆహార తరహా చిన్నతరహా పరి శ్రమను నెలకొల్పారు. 200 మంది ఉపాధి పొందుతున్నారు.

వేదానికి నిలయం 'కీసరగుట్ట'

- వేదం, ఆగమం, స్మార్థం కోర్సులు
- ముగ్గురితో మొదలై వందకు చేరిక..
- కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం..

భారతీయ సంస్కృతి సంప్రాదాలయాలకు మూలం వేదం. వేదం అంటే శివుడు... శివుడు అంటే వేదం అంటాం... వేదభ్యాసం చేసిన ప్రతి ఒక్కరూ శివునికి ప్రీతిపాత్రులవుతారని శాస్త్రం మనకు చెబుతోంది. పాశ్చాత్య ధోరణి ఆధునిక పోకడలు రాజ్యమేలుతున్న ఈ కాలంలో కొంత వేదమే జీవనాధారంగా ప్రశాతతకు నిలయం చేసుకుంటున్నారు సుప్రసిద్ధ శైవ క్షేత్రమై కీసరగుట్టలోని శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వేద పాఠశాలల్లో వేద విద్యనభ్యసిస్తున్నారు.



కీసరగుట్టలో వేద పాఠశాల

కీసర : ప్రపంచ దేశాలలోకెల్లా మనదేశంలోనే వైధిక సంస్కృతి సంప్రాదాయాలకు అత్యధిక ప్రాధన్యతనిస్తూంది. మన దేశ ఆచారాలు, సంస్కృతికి ఆకర్షితులై ప్రపంచ దేశాల ప్రజలకు మన దేశం వైపు కన్నేతి చూస్తుంటే, మనం మాత్రం పాశ్చత్య దేశాల అలవాట్లకు మోజు పెంచుకుంటున్న తరుణంలో కీసరగుట్టలో నేటి తరానికి భారతీయ సంస్కృతిని అందించాడానికి టీటీడీ అధ్వర్యంలో వేద పాఠశాలను నెలకొల్పి విద్యార్థులకు వేద విద్యను అందిస్తున్నారు. కాగా భవిష్యత్ తరాలకు వేద విద్యనందించాలనే సద్దుద్దేశ్యంతో శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వ స్వామి ఆలయ ఆధ్వర్యంలో టీటీడీ 1981లో ముగ్గురితో కీసరగుట్టపై వేద విద్యను మొదలు పెట్టింది. 36 సంవత్సరాలుగా దాదాపు వెయ్యి మందికి పైగా విద్యార్థులకు స్మార్థం, ఆగమం, వేదంలో విద్యార్థులకు విద్యను బోధిస్తూన్నారు. కాగా ప్రకృతి రమణీయం మధ్య,చుట్టు కొండలు, కోనలు, సాక్ష్యాత్తు పరమశివుడే కొలువైన శైవక్షేత్రం కావడంతో నిత్యం వేధఘోషతో కీసరగుట్ట మారిమోగిపొంతుంది.కాగా వేద పాఠశాలలో చేరిన విద్యార్థులకు టీటీడీ విద్యార్థి పేరిట వేదంలో 3 లక్షలు, స్మార్థంలో 1లక్ష, శైవ ఆగమములో 1లక్ష చొప్పున బ్యాంక్‌లో డిపాజిట్ చేస్తారు. విద్యార్థులు కోర్సు పూర్తి చేసిన ఆనంతరం కోర్సులో ఉతీర్ణత సాధింస్తే డినాజిట్ చేసిన మొత్తానికి వడ్డీతో కలిపి విద్యార్థులకు నగదు ప్రోత్సహకం అందిస్తారు. అదే విధంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు వేసి సత్కారిస్తారు. దీంతో టీటీడీ వేద పాఠశాల అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉదయం 4 గంటలకు నిద్ర లేవడం, గంటల వరకు కాలకృత్యాలు పూర్తి చేసుకోవడం, వరకు సంధ్యావందనం, ఆనంతరం సుప్రభాతం, చింతన, 7 గంటలకు పాలు,ఫలహారం, 8.30 గంటలకు పార్థన తర్వాత తరగతి గదులు ప్రారంభవౌతాయి. సాయంత్రం 6గంటల వరకు కొనకసాగిన తరగతుల ఆనంతరం విద్యార్థుల స్వీయ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 6.30 గంటలకు సాయం సంధ్యావందనం, విష్ణు సహస్రానామ పారాయణంణం. గంటలకు రాత్రి భోజనం, 9గంటలకు భగవద్గీత పారాయణం, 9.45 గంలకు నిద్రకు ఉపక్రమించడం జరుగుతుంది. ఇలా విద్యార్థులు 12 ఏళ్ల పాటు నిరంతరం వేద విద్యను ఆభ్యసించి భవిష్యత్ తరాలకు బాటలు వేస్తున్నారు. విద్యార్థులు వేదంలో రాణిస్తునే ఆటల్లో మేము తక్కువ కాదని నిరుపించుకోవడానికి ఆట విడుపుగా ప్రతి సాయంత్రం వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించుకొని చక్కటి ఆహ్లాదకరమైన జీవనం సాగిస్తారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు కొంతమంది ఆంగ్లంలోనూ రాణించి ప్రస్తుతం కొంత మంది విదేశాల్లో స్థిరపడినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కాగా పాఠశాల అభివృద్ధి కోసం తిరుపతి తిరుమల దేవస్థానం అధిక నిధులు కేటాయిస్తు పాఠశాల అభివృద్ధికి నిత్య కృషి చేస్తోంది.


స్నాతకోత్సవం జరిగే సమావేశం మందిరం


వేద విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు

పసుపు కుంకుమల విశిష్టత

తాండూర్: శుకార్యాల్లోనూ, పూజా పునస్కారాల్లోనూ పసుపు, కుంకుమల వాడకం తప్పనిసరి. అవి సర్వదా మంగళకరమని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు ఔషధ విలువలు గల క్రిమిసంహారక పదార్థం. ఇది వృక్ష సంతతికి చెందింది. భారతీయ సంస్కృతిలో ఈరెండింటికీ ఎంతో విశిష్టత ఉంది. స్థల శుద్ధికోసం, ఇళ్లలో గడప అలంకరణ కోసం పసుపు, కుంకుమలను వాడతారు. గాయాలైనప్పుడు పసుపు అద్దుతారు. ఇది చర్మానికి రక్షణ కల్పిస్తూ శరీరకాంతిని ఇనుమడింపజేస్తుంది. అందుకే స్త్రీలు పసుపును కాస్మోటిక్‌లా వినియోగిస్తారు. పూజాద్రవ్యాల్లో కీలకపాత్ర పోషిస్తూ ఆధ్యాత్మికతను పంచడంతో పాటు పసుపు గృహాల్లో వంటకు ఎంతో ఉపయోగపడుతుంది. దీంతో క్యాన్సర్ కూడా నివారితమవుతుందని పలు పరిశోధనలు రుజువు చేశాయి. ఇక కుంకుమ మన శరీరంలో ఆత్మజ్యోతి స్వరూపంలో ఉంటుంది. అలాగే దీనిని బొట్టులా ధరించడం వల్ల ముఖంలో కళ ఉట్టిపడుతుంది.సూర్యుని నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాలు కూడా శరీరంలోకి ప్రవేశించకుండా బొట్టు కాపాడుతుందంటారు. అందుకే పసుపు, కుంకుమ హైందవ సంస్కృతిలో భాగమయ్యాయి.



మహిళా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- పీఆర్టీయూ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయలక్ష్మి

ఉద్యోగపర్వం



తాండూర్: మహిళా ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి. భార్యభర్తలు ప్రభుత్వ ఉద్యోగులు అయినప్పుడు వారిని ఒకేప్రాంతంలో నియమించాలి. మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పనిచేసే ప్రాంతంలో కనీస వసతులు కల్పించాలి. సరైన సౌకర్యాలు కల్పించక పోవడంతో మహిళా ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా మానసిక ఆందోళనతో అనారోగ్యాలకు గురవుతున్నారు. మహిళా ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన చట్టాలు, హక్కులను సరిగా గుర్తించక పోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. దీనికి ప్రభుత్వాలు జవాబుదారీ కావాల్సి ఉంటుంది. మహిళా ఉద్యోగులపై ఎలాంటి అఘాయి త్యాలు జరగకుండా చట్టాలు తేవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం మహిళా ఉద్యోగుల సమస్యలపై స్పందించి ప్రభుత్వ ఉద్యోగులైన భార్య భర్తలను ఒకే ప్రాంతంలో నియమించేలా చూడాలి.

కిరోసిన్ పోసుకుని యువకుడి ఆత్మహత్య


జనార్దన్ (ఫైల్)

కడ్తాల్ : కిరోసిన్ మీద పోసుకుని నిప్పంటించుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన చుక్క నర్సింహ్మ కుమారుడు జనార్ధన్ బోలేరో వాహన డ్రైవర్‌గా పనిచేస్తాడు. గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఇంట్లో నుంచి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించి చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. తండ్రి నర్సింహ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

విద్యుదాఘాతానికి పంచాయతీ కార్మికుడి మృతి


మృతి చెందిన బాలయ్య

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల పరిధి పోల్కంపల్లిలో పంచాయతీ కాంట్రాక్టు కార్మికుడు గురువారం సాయంత్రం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. కావలి బాలయ్య(50) పంచాయతీలో చాలా కాలంగా విద్యుత్‌కు సంబంధించి పనులు చేస్తున్నాడు. కాగా ట్రాన్స్‌ఫార్మర్ బంద్ చేసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు బాలయ్యకు భార్య సుగుణమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను హత్య చేసిన భర్త

యాచారం : కుటుంబ కలహాలతో కట్టు కున్న భార్యను చంపి తన భార్య కనిపించడం లేదని పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆమనగల్లు మండలం ఫల్గుట తండాకు చెందిన శ్రీరాంనాయక్(23), లలిత (20) దంపతులు. వీరు మహేశ్వరం మండలం తుక్కుగూడలో నివాసముంటున్నారు. వీరికి ఇరువురు సంతానం ఉన్నారు. తరచూ భార్యభర్తలు ఘర్షణ పడుతుండేవారు. భార్యను ఎలాగైనా చంపాలని నిర్ణయించు కుని తాడిపర్తిలోని తాటికుంట మైసమ్మ ఆలయానికి వెళదామని నమ్మించడంతో అతని వెంట వెళ్లింది. అడవిలో ఒంటరిగా ఉన్న సమయంలో భార్యను హత్య చేశాడు. బంధువులు అనుమానించకుండ తన భార్య కనిపించడం లేదని పహాడీషరీఫ్ పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశాడు. అత్త, మామలను కూడ నమ్మించాడు. అల్లుడు శ్రీరాంపై అనుమానం ఉందని యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం పహాడీషరీఫ్ పోలీసులు నింది తుడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించడంతో తన భార్యను చంపినట్లు నేరం ఒప్పుకున్నాడు. హత్యచేసి తాడిపర్తి అడవిలో వేశానని నేరం అంగీకరించాడు. దీంతో ఎస్సై వెంకటయ్య సంఘటనా స్థలానికి వెళ్లి శవాన్ని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

సీపీఎస్ విధానం రద్దు చేసేవరకు పోరాటం

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సిరెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న నర్సిరెడ్డి

మాడ్గుల : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సిరెడ్డి అన్నారు. మాడ్గుల మండలం అవురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయకపోతే పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 1వ తేదీ పెన్షన్ విద్రోహ దినంగా పాటించి నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తామని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ స్పందించి అమలుచేయకపోతే చలో హైదరాబాద్‌కు ఉపాధ్యాయుల కార్యక్రమాన్ని చేపడతామన్నారు. జనాభాను బట్టి మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, పాఠశాలకు ప్రతి హైస్కూల్‌ను గురుకుల పాఠశాలగా ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర సెక్రటేరియట్‌లో అక్రమంగా బదిలీలు చేస్తున్నారని అలా చేయవద్దని ఈ సందర్భంగా సీఎం కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడానికి ఉపాధ్యాయులకు అన్ని వసతులు కల్పించాలని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అయ్యే ఖర్చును పెంచాలని, వంట ఏజెన్సీలకు రూ.3వేలు జీతం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, గాలయ్య, కొండల్, నర్సింహ్మ, నాగేంద్రం పాల్గొన్నారు.

మంగళపల్లిలో చోరీ

- 10 తులాల బంగారు, 28 తులాల వెండి ఆభరణాల అపహరణ
- రంగంలోకి దిగిన డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీంలు
- దొంగల కోసం గాలిస్తున్న పోలీసులు


ఇంటిని పరిశీలిస్తున్న ఎస్ఐలు రామలింగారెడ్డి, సురేశ్‌యాదవ్

ఆమనగల్లు : ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో చెనమోని రాములు ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఇంటికి తాళం వేసి రాములు కుటుంబ సభ్యులు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. రాత్రి ఇంటికివచ్చి చూడగా ఇంటి తాళం ధ్వంసం చేసి ఉంది. బీరువాలో ఉన్న 10 తులాల బంగారు, 28 తులాల వెండి ఆభరణాలను దొంగలు అపహరించుకుపోయారు. కూతురు పెళ్లి కోసం ఏప్రిల్‌లో బంగారు, వెండి ఆభరణాలు తయారుచేయించినట్లు రాములు పేర్కొన్నారు. కాగా పెళ్లి వాయిదా పడడంతో ఆ వస్తువులను ఇంట్లో బీరువాలో ఉంచినట్లు వాపోయాడు. రాములు ఫిర్యాదుతో ఆమనగల్లు ఎస్ఐలు ఎల్లపురెడ్డి రామలింగారెడ్డి, సురేశ్ యాదవ్‌లు సంఘటన స్థలానికి చేరుకుని పంచనామ చేశారు. షాద్‌నగర్ రూరల్ సీఐ మధుసూదన్ కూడ చోరీ జరిగిన ఇంటికి వచ్చి వివరాలు సేకరించారు. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌లు అదే రాత్రి గ్రామానికి వచ్చి వేలిముద్రలు, ఆధారాలు సేకరించారు. చోరీ అయిన బంగారు, వెండి ఆభరణాల విలువ రూ.3లక్షల వరకు ఉంటుందని బాధితుడు రాములు వాపోయాడు. రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేశ్ యాదవ్ తెలిపారు.

మిజిల్స్ వ్యాధి నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

డబ్ల్యూహెచ్‌వో జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ అనిల్‌కుమార్


సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ అనిల్‌కుమార్

ఆమనగల్లు : మిజిల్స్, రుబెల్లా వ్యాధి నివారణ టీకాల లక్ష్యాల పూర్తికి వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ జిల్లా ప్రత్యేక అధికారి, మిజిల్స్, రుబెల్లా వ్యాధి టీకాల కార్యక్రమ జిల్లా పర్యవేక్షకులు డాక్టర్ అనిల్‌కుమార్, యూనిసెఫ్ ప్రత్యేక అధికారి డాక్టర్ సందీప్, డిప్యూటీ టీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అజీమ్‌లు కోరారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలందరికి విధిగా టీకాలు వేయాలని వారు సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మిజిల్స్, రుబెల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంపై డివిజన్ స్థాయి ఆసుపత్రుల వైద్యులు, సిబ్బందికి, ఆశ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అనిల్‌కుమార్, సందీప్, అజీమ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆమనగల్లు, తలకొండపల్లి, గట్టిప్పలపల్లి, మహేశ్వరం, కందుకూరు ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి టీకాల కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు టీకాల కార్యక్రమం కొనసాగుతుందని వారు తెలిపారు. 2020 నాటికి మిజిల్స్ వ్యాధి నిర్మూలనకు, రుబెల్లా అరికట్టడానికి ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో ప్రజలందరు పాలుపంచుకోవాలని వారు కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రతి విద్యార్థికి విధిగా టీకా వేసి నూటికి నూరు శాతం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కవిత, జునైద్‌అహ్మద్, ప్రశంస, పరిక్షిత్, వైద్య సిబ్బంది జ్ఞానేశ్వర్, రాకేశ్‌సింగ్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సావిత్రమ్మ, ప్రమీళమ్మ, జయశ్రీ, రాణెమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపటినుంచి ఖేల్ భారత్ క్రీడోత్సవాలు

మహేశ్వరం : పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జన్మశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యం పెంచి జాతీయస్థాయి గుర్తింపు తేవడానికి మహేశ్వరం మండలంలో ఖేల్ భారత్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల ఎంపీటీసీ సభ్యుడు తెల్గమళ్ల యాదీష్ అన్నారు. గురువారం మహేశ్వరం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బీజేవైఎం మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5, 6 తేదీల్లో మండల కేంద్రంలోని అక్కన్న మాదన్న మైదానంలో కబడ్డీ, ఖోఖో టగ్‌ఆఫ్‌వార్ క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. యువతలో జాతీయ భావాలు పెంచడమే క్రీడల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. 18 నుంచి 30 సంవత్సరాల యువతీ యువకులు ఈ క్రీడల్లో పాల్గొనాలని విజేతలకు మొదటి బహుమతి రూ.11 వేలు, ద్వితీయ బహుమతి రూ.6 వేలతోపాటు మెమెంటోలు బహూకరించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎన్నికైన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయికి ఎంపికైనవారిని జాతీయ స్థాయికి పంపించనున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే క్రీడలను ప్రధాని నరేంద్ర మోడీ వీక్షించి ఆయన చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేస్తారన్నారు. మహేశ్వరంలో నిర్వహించే ఈ క్రీడలను ప్రారంభించేందుకు బీజేపీ జాతీయ కార్యదర్శి మురళీధర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. బొక్క నర్సింహారెడ్డి, క్రీడల వివరాలను తెలుసుకునేందుకు 9848905061, 9640609060, 9948580331 నెంబర్లకు ఫోన్‌చేసి సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు పోతర్ల సుదర్శన్ యాదవ్, దేశ్యానాయక్, పి.శ్రీనువాస్, రఘు, బి.భరత్, సాయి, మల్లేష్, రాజేందర్, ఉపేందర్, బీజేవైఎం మండలాధ్యక్షుడు కె.సిద్దు, రఘు, శ్రావణ్‌లు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో సమస్యలు తీర్చాలి

దళిత స్త్రీశక్తి రాష్ట్ర కోఆర్డినటేర్ భాగ్యలక్ష్మి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని దళిత స్త్రీశక్తి రాష్ట్ర కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మీ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎం.రఘునందన్‌రావు, డీఈవో సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేవెళ్ల, షాబాద్ మండలాల్లోని 26 ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షించగా ఎన్నో సమస్యలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కొరవడ్డాయని తెలిపారు. రెగ్యూలర్ స్వీపర్లు, అటెండర్లు, వాచ్‌మెన్లు లేకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రహరిగోడలు లేవని దీంతో పశువులు సంచరిస్తున్నాయని, పాఠశాలలు పునఃప్రారంభమై రెండు నెలలు గడిచిపోతున్నా నేటికి యూనిఫాం ఇవ్వలేదని, దరఖాస్తులు చేసుకున్న పిల్లలకు ఇప్పటికి స్కాలర్‌షిప్‌లు రావాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె కోరారు. ఆమెతోపాటు దళిత స్త్రీశక్తి మహిళ కలయిక నాయకులు దీవన, అనిత, కౌసల్య, అంజమ్మ ఉన్నారు.

లారీ ఢీకొనివ్యక్తి మృతి

అబ్దుల్లాపూర్‌మెట్ : బైక్‌ను లారీ ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ వద్ద గురువారం సాయంత్రం ఈ సంఘటన చోటుచేసుకుంది. వరంగల్ జిల్లా మహబూబాబాద్ మండలం గంగినికొండ గ్రామానికి చెందిన రామచంద్ర(40) కుటుంబ సభ్యులతో కలిసి హయత్‌నగర్ ఆర్టీసీ డిపో వెనుక ఓ కాలనీలో ఉంటున్నాడు. గురువారం సాయంత్ర రామచంద్రం ద్విచక్ర వాహనంపై అబ్దుల్లాపూర్‌మెట్ వైపుకు వెళ్తున్నాడు. పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగ్‌రోడ్డు వద్దకు రాగానే హయత్‌నగర్ వైపు నుంచి వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. కిందపడిన రామచంద్ర తలపై నుంచి లారీ వెళ్లడంతో తల చిద్రమై అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ లారీని పక్కన నిలిపి పారిపోయాడు. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని టీఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఇనాయత్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బొడంపహాడ్ పాఠశాలలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు. **-షాబాద్**

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇలా..

● పట్టించుకోని అధికారులు

చేవెళ్ల రూరల్ : అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనం ఇస్తున్నాయి. మండల కేంద్రంలోని ఊరెళ్ల రోడ్డు వెంబడి బ్రిడ్జి పక్కన చిన్న ట్రాన్స్‌ఫార్మర్ పడిపోయి ఉంది. అయితే సంబంధిత ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్ తొలగించి ఉంది. అయితే ట్రాన్స్‌ఫార్మర్ చాలా కాలం క్రితం పడిపోయి ఉందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. అలాగే మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దిమ్మకు బదులుగా ఇనుప డ్రమ్ముపై ఉంచి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ప్రమాదం అని తెలిసినా విద్యుత్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఆలూరులో రేకు డ్రమ్‌పై ఉంచిన ట్రాన్స్‌ఫార్మర్



ఊరెళ్ల రోడ్డులో వృథాగా పడేసిన ట్రాన్స్‌ఫార్మర్



హనుమాన్ దేవాలయంలో నీళ్లు పోస్తున్న గ్రామస్థులు

ఆంజనేయునికి జలాభిషేకం

చేవెళ్ల రూరల్ : వర్షాల జాడ కన్పించకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, వర్షాలు కురిపించి పంటలను కాపాడాలని మండలంలోని మల్కాపూర్ గ్రామస్థులు గురువారం గ్రామంలోని హనుమాన్ దేవాలయం, శివలింగం, నంది విగ్రహాలపై నీళ్లుపోశారు. ఊరుఊరంతా ఇంటికో బిందె నీళ్లు పోశారు. వర్షాలు బాగా కురిపించి పంటలను కాపాడాలని గ్రామస్థులు భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

'మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ టీకాలను విజయవంతం చేయాలి'

షాబాద్ : ఈ నెల 17 నుంచి మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ టీకాలను విజయవంతం చేయాలని డాక్టర్ స్రవంతి, సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆశవర్కర్లకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఆర్ఎంపీలకు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'విద్యార్థి లోకాన్ని జాగృతం చేసిన టీఆర్ఎస్వీ'

శంకర్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర సాధనలో టీఆర్ఎస్వీ ప్రధాన భూమిక పోషించిందని టీఆర్ఎస్వీ జిల్లా ఉపాధ్యక్షుడు, అధికార ప్రతినిధి లక్ష్మీనర్సింహారెడ్డి పేర్కొన్నారు. శంకర్‌పల్లి జాగృతి డిగ్రీ కళాశాలలో గురువారం టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం 2002 సంవత్సరంలో ఆవిర్భవించిందని తెలిపారు. నిత్య చైతన్యంతో పనిచేస్తూ విద్యార్థి లోకాన్ని ఒకటి చేసిన ఘనత టీఆర్ఎస్వీకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మహేశ్వర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, అజయ్‌గౌడ్, విక్రాంత్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నతాశయంతో ముందుకు సాగాలి

శంకర్‌పల్లి: విద్యార్థులు ఉన్నతాశయంతో ముందుకు సాగాలని సామాజిక సమరసతా తెలంగాణ కన్వీనర్ అప్పల ప్రసాద్ పేర్కొన్నారు. శంకర్‌పల్లిలోని డీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల ఏబీవీపీ సదస్సు జరిగింది. ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాశ్చాత్య అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జాతి నాయకులైన వివేకానంద, అబ్దుల్ కలాం, అంబేద్కర్, అడుగు జాడల్లో నడుచుకోవాలని అన్నారు.

'లో ఓల్టేజీ సమస్య తీర్చాలి'

శంకర్‌పల్లి: మీర్జాగూడ గ్రామంలో లోఓల్టేజీ సమస్య తీర్చాలని గ్రామస్థులు డిమాండు చేశారు. విద్యుత్ సమస్య పరిష్కరించాలని కోరుతూ గురువారం ఏఈ హథీరాంకు వినతిపత్రం అందజేశారు.

వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ దీక్షలు

మొయినాబాద్: కేంద్రం ప్రభుత్వం వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల పరిధిలోని హిమాయతనగర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి గణేష్ మాదిగ, మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి శివ మాదిగ, శ్రీనివాస్‌మాదిగ, ప్రవీణ్‌కుమార్, సాయిలు తదితరులు ఉన్నారు.

'హరిత తెలంగాణకు ముఖ్యమంత్రి కృషి'



నాగిరెడ్డిగూడలో మొక్క నాటుతున్న ఓఎస్‌డీ ప్రియాంక వర్గీస్

మొయినాబాద్: రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషిచేస్తున్నారని సీఎం కార్యాలయ ఓఎస్‌డీ, హరితహారం కార్యక్రమం ఇన్‌చార్జి ప్రియాంక వర్గీస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ రెవెన్యూ పరిధిలో ప్రేయర్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రోజు రోజుకు అడవులు అంతరించి పోతున్నాయని.. అడవులు నరకడం మూలంగా వర్షాలు సరిగ్గా కురవడం లేదని అన్నారు. రాష్ట్రంలో 3 వేల నర్సరీలు ఉన్నాయని వాటి ద్వారా మొక్కలు పెంచడం జరుగుతుందని చెప్పారు. ప్రతి చర్చి ఆవరణలో 100 మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు ముందుకొచ్చిన వారు కోరిన మొక్కలు అందజేయాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుభాషిణి, తహసీల్దార్ నాగయ్య, వీఆర్‌వో శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తారాబాయి, అటవిశాఖ బీట్ అధికారి మధులత తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో : ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణ సామాజిక బాధ్యతగా భావించాలని సీఐ గురువయ్యగౌడ్, షాబాద్ ఎస్ఐ రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి హరితహారంలో భాగస్వాములు కావాలన్నారు. మొక్కలను నాటడమే కాక వాటిని పరిరక్షించడం చాలా ముఖ్యమన్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో ఒక్కొక్క మొక్కను ఒక్కొక్కరు దత్తత తీసుకుని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, కరీంనగర్ వైస్ ఎంపీపీ సుష్మ, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.



షాబాద్ పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్క నాటుతున్న సీఐ గురువయ్యగౌడ్, ఎస్ఐ

ప్రాణహిత రద్దుపై టీఆర్ఎస్ ప్రతినిధులు సమాధానం చెప్పాలి

● మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాల్గారి రమణారెడ్డి

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల ఎడారిగడ్డను సశ్యశామలం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును టీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిన ఉత్తర తెలంగాణకు ఎందుకు తరలించారో టీఆర్ఎస్ నాయకులు చేవెళ్ల ప్రజలకు సమాధానం చెప్పలని చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాల్గారి రమణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాయలంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య ఎందుకు ప్రజలకు స్పష్టత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రాణహిత- చేవెళ్ల సాధన కోసం అన్ని పక్షాలతో కలిసి ముందుకు వెళ్లనున్నట్లు చెప్పారు. సమావేశంలో మండల యుత్ కాంగ్రెస్ అధ్యక్షుడు టేకుపల్లి శ్రీనివాస్‌యాదవ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు బురాన్ విఠలయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాషిత్, నాయకులు నత్తి కృష్ణారెడ్డి, రాజు, గుత్తి భీమయ్య తదితరులు ఉన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

మొయినాబాద్: మండల పరిధిలోని కనకమామిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించనున్నారు. శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తున్నారు. వ్రతాలు ముగిసిన తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

'విద్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

మొయినాబాద్: విద్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఇండస్ట్రియల్ అడ్వైజర్ మురళీకృష్ణ అన్నారు. ఈ బాధ్యతను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు తీసుకోవాలని తెలిపారు. గురువారం మండల పరిధిలోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి చల్లా రామయ్య, ఉపాధ్యాయులు రూప, స్పందన, కిరణ్మయి తదితరులు ఉన్నారు.

'ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల జీతాలు పెంచాలి'

శంకర్‌పల్లి: ఆదర్శ పాఠశాలలో పనిచేయుచున్న ఔట్‌సోర్సింగ్ బోధన, బోధనేతర సిబ్బంది జీతాలను వెంటనే పెంచాలని జిల్లా ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండు చేశారు. ఆదర్శ పాఠశాలలోని బోధన, బోధనేతర సిబ్బంది జీతాలు పెంచాలని కోరుతూ రంగారెడ్డి, వికారాబాదు జిల్లాలకు చెందిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది గురువారం ఆదర్శ పాఠశాల రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సత్యనారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహులు, చెన్నారెడ్డి, శ్రీకాంత్, అశోక్, మధుసూదన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సబిత, శాంతలక్ష్మి, బాలప్రభ, క్రిష్ణవేణి, పారిజాత తదితరులు ఉన్నారు.

కుమ్మెర గ్రామాన్ని సందర్శించిన అగ్రి బిజినెస్ విద్యార్థులు

చేవెళ్ల రూరల్ : రైతులు సాంకేతిక రంగాలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఏడీఏ దేవ్‌కుమార్ తెలిపారు. గురువారం రాజేంద్రనగర్ వ్యవసాయశాలలో చదువుతున్న అగ్రి బిజినెస్ విద్యార్థులు క్షేత్రస్థాయిలో చేవెళ్ల మండల పరిధిలోని కుమ్మెర గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న పంటల సాగు, పెట్టుబడులు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏడీఏ మాట్లాడుతూ... రోజురోజుకు వస్తున్న వ్యవసాయ మార్పులను తెలుసుకోడానికే యూనివర్శిటీ విద్యార్థులు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ ఆత్మ బీటీఎం లక్ష్మణ్‌రావు, ఆత్మకమిటీ సభ్యుడు సురేందర్, అధికారులు, విద్యార్థులు, రైతులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలు ప్రారంభం

మాడ్గుల : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ మాడ్గుల మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. శిబిరంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, బజార్, నాయకులు యాదగిరి, వెంకటయ్య, మైసయ్యలు కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ల గౌడ్, ఎంపిటిసిలు దేవయ్యగౌడ్, శంకర్ నాయక్, సర్పంచులు రాంరెడ్డి, నారాయణగౌడ్, జంగయ్య, కాంగ్రెస్ నాయకులు తిరుపతిరెడ్డి, లక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి సత్యం, మండల ఇంచార్జి బక్కని నర్సింహులు సందర్శించి సంఘీభావం తెలిపారు.

'ప్రోటోకాల్ పాటించాం'

కడ్తాల్ : మండలంలోని రేక్యతండాలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించ లేదని మక్తమాదారం సర్పంచ్ నర్సింహ పేర్కొనడం సరైంది కాద ని టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు హరిచంద్ నాయక్ అన్నారు. మంత్రి పర్యటన గురించి ముందుగానే సర్పంచ్‌కు సమాచారం అందించామని ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

బూత్‌కమిటీ ఎన్నిక

తలకొండపల్లి : మండల పరిధిలోని యెడవల్లి గ్రామ పంచాయతీ చెన్నారం గ్రామంలో గురువారం బీజేపీ 20వ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు బక్కికుమార్ ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా మహేశ్, ఉపాధ్యక్షులుగా రాములు, నేనావత్ కేశ్య, ప్రధాన కార్యద ర్శులుగా నర్సింహ, నేనావత్ సోమ్ల, కోశాధి కారిగా శివచారి, కార్యవర్గ సభ్యులుగా కృష్ణయ్య, శ్రీను, రాములు, పాపయ్య, మల్లయ్య, శ్రీశైలం తదితరులు ఎన్నికయ్యారు.

మొక్కజొన్న పంట పరిశీలన

తలకొండపల్లి : మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి రాజు మొక్కజొన్న పంటలను పరిశీలించారు. తెగుళ్ల నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, తిరుపతయ్య, రాములు, శేఖర్, నరేందర్ రాజు తదితరులు ఉన్నారు.

పంచాయతీ ఏర్పాటుకు వినతి



ఎమ్మెల్సీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కడ్తాల్: మండల పరిధిలోని న్యామతాపూర్, నాగిరెడ్డి గూడ తండాలను కలిపి ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ మేరకు గురువారం టిఆర్ఎస్ నాయకులు శంకర్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. రావిచేడ్, న్యామతాపూర్ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్సీ సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. శ్రీనివాస్, శంకర్ నాయక్, మహేశ్, రాములు, మణికంఠ, ప్రవీణ్, గణేశ్, రాహుల్ తదితరులున్నారు.

'నాయకుడిగా గుర్తింపు ఇచ్చేది బీజేపీనే'

తలకొండపల్లి : సామాన్య కార్యకర్తలను గుర్తించి గొప్ప నాయకులుగా ముందుకు తెచ్చే పార్టీ బిజెపియేనని బిజెవైఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నీలకంఠం పాండు అన్నారు. తనను రాష్ట్ర బిజెవైఎమ్ కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు పాండు హర్షం వ్యక్తం చేస్తూ తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి, బిజెవైఎమ్ రాష్ట్ర అధ్యక్షుడు భరత్ గౌడ్, నర్సింహరెడ్డి, హరిప్రసాద్, శ్రీధర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రేవంత్ అరెస్టు అప్రజాస్వామికం



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న నాయకులు

● టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ఆమనగల్లు : రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, అక్రమాలను నిలదీస్తున్న టీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులను ప్రభుత్వం అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలో గురువారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి మౌనప్రదర్శన చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎంగళి శ్రీధర్, కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి కుమార్‌గౌడ్‌లు మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనుముల రేవంత్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామిక మన్నారు. రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్శిటీలో హార్టికల్చర్ విద్యార్థులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా సంఘీభావం తెలుపడానికి వెళ్లిన రేవంత్‌ను, విద్యార్థులను అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం విపక్షాల గొంతు నొక్కుతూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందని శ్రీధర్, కుమార్‌గౌడ్‌లు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అఫ్రోజ్, రాము, నరేశ్‌యాదవ్, పరమేశ్, మణికంఠ, రాజు, రమేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంగా మొక్కల పెంపకం చేపట్టాలి



మొక్కలు నాటుతున్న ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహగౌడ్

ఆమనగల్లు : మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రజలందరు సామాజిక బాధ్యతగా గుర్తించి ఉద్యమ స్ఫూర్తితో చేపట్టాలని ఆమనగల్లు ఉమ్మడి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు లాల్‌కోట నర్సింహగౌడ్ పిలుపు నిచ్చారు. అంతరించిపోతున్న వృక్ష సంపదను పెంపొందిస్తేనే మానవాళి మనుగడ ఉంటుందన్నారు. చరికొండ గ్రామంలో గురువారం హరితహారం నిర్వహించారు. నర్సింహ పాల్గొని ఎంపిటిసి గౌని యాదమ్మ, స్థానికులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు. పాఠశాలలో విద్యార్థులందరికి ఇళ్ల వద్ద నాటి సంరక్షించాలని ప్రతి ఒక్కరికి 3 మొక్కల చొప్పున పంపిణీ చేశారు. హెచ్ఎం శ్రీనివాస్, కార్యదర్శి విజయభాస్కర్, వార్డు సభ్యులు, గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కడ్తాల్ ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ కోరారు. కడ్తాల మండల పరిధిలోని మక్తమాదారం గ్రామంలో గురువారం ఎమ్ఆర్‌పిఎస్, ఎమ్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని నాయకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. గ్రామం శివారులో ఉన్న శివాలయం, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు హరిచంద్, నాయకులు యాదగిరి, చందు, శివభద్రు, రమేశ్, చరణ్, శివ, మహేశ్, నర్సింహ, రమేశ్, సిద్దు, సత్యం, పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే హరితహారం విజయవంతం



మండల సమావేశంలో మాట్లాడుతున్న జైపాల్‌నాయక్

మాడ్గుల : మాడ్గుల మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించారు. ఎంపిపి జైపాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పిటిసి పగడాల రవి పాల్గొన్నారు. శాఖల వారిగా సమీక్షించారు. సమావేశానికి తక్కువ సంఖ్యలో సభ్యులు హాజరు కావడంతో సమాచారం ఇవ్వలేదా అని జడ్పిటిసి ఈ సందర్భంగా ఎంపిడిఓను ప్రశ్నించగా అందరికి సమాచారం అందించానని తెలిపారు. గతంలో నాటిన మొక్కలు పర్యవేక్షణ లేకనే ఫలితాలు లేవని మళ్లీ అలా జరుగకుండా చూడాలన్నారు. నాటిన మొక్కలకు నీరందించేందుకు ప్రతి గ్రామ పంచాయితీకి ట్యాంకర్ కేటాయించాలని సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు, అన్నెబోయిన్‌పల్లి సర్పంచ్ రాంరెడ్డిలు కోరారు. ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు సరఫరా చేయాలని ఎంపిటిసి శంకర్ నాయక్ అధికారులకు తెలిపారు. హరితహారంలో ప్రతి ఒక్కరు పాల్గొని ఉద్యమంగా మొక్కలు నాటేలా చూడాలని సమావేశంలో ఎంపిపి జైపాల్ నాయక్ సభ్యులను కోరారు. ఎంపిడిఓ పారుక్‌హుస్సేన్, తహసీల్దార్ పాండునాయక్, ఏఈ అశోక్, ఎపిఎమ్ రామస్వామి, ఎపిఓ నర్సింగ్, ఎంపిటిసిలు లాలయ్య గౌడ్,నిరంజన్, శంకర్‌నాయక్, జంగయ్య గౌడ్, దేవయ్య గౌడ్,సర్పంచ్‌లు నారాయణ గౌడ్, జంగయ్య, రాంరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు సంతకాల సేకరణ



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో సంతకాల సేకరణ నిర్వహించారు. విద్యార్థులందరు మధ్యాహ్న భోజనం కావాలని సంతకాలు చేశారు. సురేశ్ నాయక్ మాట్లాడుతూ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించకపోవడం వల్ల విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడుతూ కొందరు విధిలేక ఇంటికి వెళ్తున్నారని అన్నారు. ఎన్ఎస్‌యుఐ నాయకులు ఫిరోజ్, మల్లేశ్, శివకుమార్ యాదవ్, రాఘవేందర్, మహిపాల్, సంజీవ, భాస్కర్ పాల్గొన్నారు. - (ఆమనగల్లు)

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



కాంగ్రెస్‌పై ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అనుచిత, అహంకార వ్యాఖ్యలను నిరసిస్తూ పట్టణంలో గురువారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. బస్టాండ్ ఎదుట శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై కొద్దిసేపు బైఠాయించి ధర్నా చేశారు. కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి టిఆర్ఎస్‌కు, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి ఖలీల్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్ లు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం స్వరాష్ట్ర కలను కాంగ్రెస్ సాకారం చేస్తే వచ్చిన తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రి పదవిని పొంది నేడు అహంభావం, దొర దురహంకారంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నాయకులు రామలింగం, వస్పుల శ్రీశైలం, సుదర్శన్, శివకుమార్, మహిపాల్, శివ పాల్గొన్నారు. - (ఆమనగల్లు)

'పనితీరును బట్టే అధికారులకు గుర్తింపు'

ఆమనగల్లు : పనితీరును బట్టే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రజల్లో కీర్తి లభిస్తుందని ఆమనగల్లు సబ్‌పోస్ట్‌మాస్టర్ రాజశేఖర్ అన్నారు. ఉపతపాల కార్యాలయంలో ఈడిఎమ్‌సీలుగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఎమ్.డి. నసీరోద్దీన్, ఎమ్.డి.నిరంజన్‌లకు గురువారం వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. నసీరోద్దీన్, నిరంజన్‌లను రాజశేఖర్, సిబ్బంది పూలమాలలు ,శాలువాలతో సత్కరించి అభినందించారు. ఉద్యోగులు విష్ణుమూర్తి, రమేశ్‌గౌడ్, యాదయ్య, రాజారామ్, శరత్, శంకరయ్య ,రవీందర్, ఇందిరా పాల్గొన్నారు.

కోనాపూర్ మాజీ సర్పంచ్ పర్వతాలు ఆకస్మిక మృతి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

ఆమనగల్లు : ఆమనగల్లు మండలం కోనాపూర్ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొడుగు పర్వతాలు (60) గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా మృతి చెందారు. ఉదయం స్వల్ప అస్వస్థతకు గురి కావడంతో పర్వతాలు ఆమనగల్లులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చి చికిత్స చేయించుకొని తిరిగి గ్రామానికి వెళ్లి పొలం వద్దకు చేరుకున్నాడు. కొద్దిసేపటికే పర్వతాలు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య పార్వతమ్మ, నలుగురు పిల్లలు ఉన్నారు. ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, మాజీ మంత్రి జి.చిత్తరంజన్‌దాస్, మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ లు కోనాపూర్ గ్రామంలో పర్వతాలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కాంగ్రెస్‌కి పర్వతాలు మృతి తీరని లోటని ఆమనగల్లు మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నేనావత్ బీక్యానాయక్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపిపి పాలకుర్ల బుగయ్యగౌడ్ లు అన్నారు. పర్వతాలు మృతి పట్ల మండల సర్పంచ్‌ల సంఘం లాల్‌కోట నర్సింహగౌడ్ ,టిఆర్ఎస్ జిల్లా నాయకుడు వస్పుల జంగయ్య, బంజార సేవా సంఘం నాయకుడు హర్యనాయక్ తదితరులు సంతాపం తెలిపారు.

ఆంధ్రజ్యోతి
6
ఇబ్రహీంపట్నం
రంగారెడ్డి, శుక్రవారం 4 ఆగస్టు 2017
ఇబ్రహీంపట్నం । యాచారం । మంచాల । ఆదిభట్ల

'దివ్యాంగులకు ఐదుశాతం రిజర్వేషన్లు అమలు చేయండి'

యాచారం : దివ్యాంగులకు చట్టసభలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతోపాటు 90శాతం రాయితీతో ఐదు లక్షల ఆర్థిక సాయమందించాలని దివ్యాంగుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొరెంకల నర్సింహా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల సమస్యలు తీర్చాలని కోరుతూ గురువారం యాచారం మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈసందర్భంగా జరిగిన ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు జీవనభృతి అందించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఆసంఘ నాయకులు యాదయ్య, మంజుల, రాజు, సాయిలు తదితరులున్నారు.

మాంసం ఎగుమతి చేసేలా చర్యలు

గత పాలకులు గొల్లకుర్మలకు చేసిందేమీ లేదు

డిసెంబర్ లేదా మార్చి నాటికి ఇంటింటికీ తాగునీరు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం : రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు మాంసాన్ని ఎగుమతి చేసి గొల్లకుర్మల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి వెల్లడించారు. గురువారం యాచారం మండలం నజ్దిక్‌సింగారంలో 32 మంది లబ్ధిదారులకు 21 గొర్రెల చొప్పున పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయితీపై అందించిన గొర్రెలను అమ్మినా కోసినా తగు చర్యలుంటాయన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం నుంచి మరే ఇతర పథకాలు అందకుండా చర్యలుంటాయని హెచ్చరించారు. గొర్రెలు ఎలాంటి వ్యాధులు సోకినా తక్షణమే వైద్యసేవలందిస్తామన్నారు. నజ్దిక్‌సింగారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసం తాను అధికంగా నిధులు ఇస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు40నుంచి 70లక్షల నిధులు గ్రామాభివృద్ధికి కేటాయించినట్లు చెప్పారు. మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ పథకాలు రాష్ట్ర ప్రజల మెప్పు పొందుతున్నట్లు చెప్పారు. వచ్చే డిసెంబర్ లేదా మార్చి నాటికి ఇంటింటికి తాగు నీటి నల్లాకనెక్షన్ ఇచ్చి తీరుతామన్నారు. త్వరలో రైతులకు సాగునీరందించి వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే సాగునీటి పంపిణీపై సర్వే చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. శివన్నగూడ నుంచి రెండు టీఎంసీల నీరు రైతులకందించి తీరుతామని ఆయన తెల్పి చెప్పారు. యాచారం మండలంలో గొర్లకాపరులకు గొర్రెలందించాలని ఎంపీపీ రమావత్‌జ్యోతినాయక్ ఎమ్మెల్యేను కోరారు. సమావేశంలో జడ్పీటీసీ కె.రమేష్, నజ్దిక్‌సింగారం, యాచారం, తక్కళ్లపల్లి, గడ్డమల్లాయగూడ, చౌదర్‌పల్లి, గున్‌గల్ గ్రామాల సర్పంచులు అరుణ, భవాని, నర్రెమల్లేష్, మారోజుకళమ్మ, గౌరనర్సింహ, అచ్చనమల్లిఖార్జున్, ఉపసర్పంచ్ వరప్రసాద్ రెడ్డి తదితరులున్నారు.



ఎమ్మెల్యేకు గొర్రెనందిస్తున్న కాపరి యాదమ్మ

'అభివృద్ధిని చూసి ఓర్వలేక నిందలు'

మంచాల మండలం రంగాపూర్ ఘటనను కొంత మంది నాయకులు రాజకీయం చేయడం సరైందికాదని, బాధిత కుటుంబానికి ఆరు లక్షల రూపాయల ఆర్థికసాయమందించినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం నజ్దిక్‌సింగారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత మంది రాజకీయ నాయకులు చిన్న ఘటనను రాద్ధాంతం చేసి రాజకీయ లబ్ధిపొందాలని యత్నించడం తగదని హితవు పలికారు. ఈ ఘటనపై పాదయాత్రలు చేయడం దుర్మార్గమన్నారు.

వర్గీకరణ జరిగేదాకా ఉద్యమం

ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాగంటి సత్యం

మంచాల : ఎస్సీవర్గీకరణ జరిగేదాకా వివిధ రూపాల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాగంటి సత్యం స్పష్టం చేశారు. ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణకోసం మంచాలలో చేపట్టిన రిలేనిరాహార దీక్షా శిబిరాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రాగంటి సత్యం మాట్లాడుతూ వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పక్షాలను డిమాండ్ చేశారు. ఇందుకోసం రాష్ట్రానికి చెందిన అఖిల పక్షబృందాన్ని ఢిల్లీకి పంపించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. రిలేదీక్షల్లో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బండమీది కృష్ణ, మండల అధ్యక్షుడు ఏర్పుల మల్లేష్, ప్రధానకార్యదర్శి నోసుప్రవీణ్, ఊదరి నర్సింహ, గ్యార శ్రీనివాస్, పి.జగన్, సీహెచ్.పాండు, జంగయ్య, మహేందర్, శేఖర్, ఒగ్గుశ్రీనివాస్ తదితరులు పాల్గొనగా దీక్షా శిబిరాన్ని వైఎస్ఆర్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి మాదగోని జంగయ్యగౌడ్, సీపీఎం రైతుసంఘం జిల్లా కార్యదర్శి నర్ర శ్రీశైలం, ఎల్లమ్మ తండా సర్పంచ్ జగదీష్ సందర్శించి ఎమ్మార్పీఎస్ నేతలకు సంఘీభావం ప్రకటించారు.

టీఆర్ఎస్ పదవుల పంపకంపై

అలిగిన సీనియర్లు

అనర్హులకే అందలమా ..?

యాచారం : మండలంలో సీనియర్లనుకాదని జూనియర్లకే పార్టీ పగ్గాలప్పజెప్పడం సరైంది కాదని ఇబ్రహీంపట్నం టీఆర్ఎస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, యాచారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గజ్జెరామకృష్ణయాదవ్, ఎండీసంధాని, ముత్యాల మధుసూదన్ రెడ్డి తదితరులు విమర్శించారు. గురువారం యాచారంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు సమావేశమయ్యారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని పక్కన పెట్టి అనర్హులను అందలమెక్కించడం దారుణమన్నారు. రాజకీయ అనుభవం లేని వారికి పదవులు కట్టబెట్టడం ఎంత దాకన్యాయమని ప్రశ్నించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే మరోసారి ఆలోచన చేసి పార్టీ కోసం శ్రమించిన వారికి పదవులు కట్టబెట్టాలని వారు కోరారు. సీనియర్లకు అన్యాయం చేయరాదని వారు కోరారు.

దళితులపై సర్కార్ మొసలి కన్నీరు

దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోసుపల్లి ప్రతాప్

ఆదిభట్ల : దళితులపై ప్రభుత్వం కుట్ర పూరిత ధోరణితో వ్యవహరిస్తున్నదని భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోసుపల్లి ప్రతాప్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని మంగల్‌పల్లి వద్ద గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అశోక్ గౌడ్, దళిత మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బచ్చిగల్ల రమేష్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఆధ్వర్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల పట్ల కపట ప్రేమ కురిపిస్తూ వారిని మోసం చేస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి తన మూడేళ్ల పాలనలో దళితులపై దాడులు చేయించడం తప్ప వారికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి తనయుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల గ్రామంలో దళితులపై పోలీసులు దాడులు చేసి తీవ్రంగా గాయపరచడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. బాధితులను ఇప్పటి వరకు టీఆర్ఎస్ నాయకులు పరామర్శించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దళితులకు ఎంతో చేసినట్లు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు చేసింది ఏంటని వారికి చేసిన సాయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేరెళ్ల బాధితులకు కోర్టు కండీషన్‌లతో కూడిన బెయిలు ఇవ్వడంతో వారు అక్కడే ఉండాల్సిన పరిస్థితి తలెత్తిందని వారికి నెల రోజుల పాటు వసతి భోజనం కూడా తమ పార్టీ ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రావుల మల్లేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఉడుతల నర్సింహ్మాగౌడ్, బాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళిత మోర్చా కార్యవర్గం ఎంపిక

ఇబ్రహీంపట్నం మండల దళిత మోర్చా అధ్యక్షుడిగా మేకల సత్య నారాయణ, ఉపాధ్యక్షులుగా పెంటయ్య, ఇబ్రహీం, బాలరాజ్, ప్రధా కార్యదర్శిగా నరాల రమ, కార్యదర్శులు కాకి జంగయ్య, మంత్రి నర్సింహ్మ, మేకల సురేష్, జెట్టి యాదగిరి, కోశాధికారిగా కె.కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మొగిలి గణేష్ తెలిపారు.

'గర్భిణులు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలి'

ఆదిభట్ల : గర్భిణులు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆదిభట్ల ఎంపీటీసీ కోరె కళమ్మ జంగయ్య సూచించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఆదిభట్ల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు టింగ్రీకర్ బేబి, సుజాతతో కలిసి గురువారం ఆదిభట్ల గ్రామంలో పర్యటించి గర్భిణులను కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. అనంతరం వారితో మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో వైద్యుల సలహాలు పాటించాలని వారి సూచనల మేరకు మందులు, టీకాలు సకాలంలో వేసుకోవాలని సూచించారు.

తాళ్లపల్లిగూడలో టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు

మంచాల : మంచాల మండల పరిధి తాళ్లపల్లిగూడలో టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లానాయకుడు ఎండీ.జానీపాష, సర్పంచ్ ఏర్పుల యాదయ్య, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు లింగస్వామి, యువజన నాయకుడు గణేష్, టీఆర్ఎస్ నాయకుడు పొలమోని భిక్షపతి, టీఆర్ఎస్‌వీ నాయకులు రమేష్, హరికృష్ణ, బుగ్గరాములు, అశోక్, శివకుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'రేషన్‌షాపుల్లో అన్ని రకాల సరుకులు పంపిణీచేయాలి'

మంచాల : రేషన్‌షాపుల్లో అన్నిరకాల నిత్యావసర సరుకులు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలుగురైతు జిల్లానాయకుడు బత్తులమోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం ఆయన ఆంధ్రజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ చౌకధరల దుకాణాలను కేవలం బియ్యం పంపిణీకే పరిమితం చేశారని చెప్పారు. దీంతో సామాన్యులు మిగతా సరుకుల కోసం ప్రైవేటు షాపుల్లో అధికమొత్తం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

'వంటగ్యాస్ ధరలను నియంత్రించాలి'

మంచాల : వంటగ్యాస్ ధరల పెంపును నియంత్రించాలని వైఎస్ఆర్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి మాదగోని జంగయ్యగౌడ్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంటగ్యాస్ ధరల పెంపుతో నిత్యావసర ధరలు ఆకాశాన్నంటి సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సత్వరమే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రజలపై అదనపు భారం పడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని

తిరుమల మిల్క్ కంపెనీ ఎండీకి సమ్మె నోటీస్

యాచారం : తిరుమల మిల్క్ కంపెనీ కార్మికుల సమస్యలు తీర్చాలని గురువారం కంపెనీ కార్మిక సంఘ నాయకులు భూపాల్, జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు బి.మధుసూదన్ రెడ్డి కంపెనీ ఛైర్మన్, ఎండీలకు సమ్మె నోటీసు అందచేశారు. 200 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, 2016 ఆగస్టు 22న చేసుకున్న ఒప్పందం ప్రకారం వేతనాలుపెంచడంతో పాటు సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సీపీఎం కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా, సీఐటీయూ మండల కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, నాగి రెడ్డి, బాలకృష్ణ,సుదాకర్, శివ, రమేష్‌లున్నారు.



సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మికులు

తల్లిపాల వారోత్సవాల కరపత్రం విడుదల

ఇబ్రహీంపట్నం: తల్లిపాల వారోత్సవాలకు సంబంధించి ఇబ్రహీంపట్నం ఏసీడీఎస్ ప్రాజెక్టు రూపొందించిన కరపత్రాన్ని గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు, సీడీపీవో జి.శాంతిశ్రీ ఆవిష్కరించారు. తల్లిపాల ఆవశ్యకతను ప్రతి బాలింతకు తెలియజెప్పాలని కలెక్టర్ సూచించారు. తల్లిపాల సంస్కృతికి సుస్థిర ప్రోత్సాహం అనే అంశంపై తగు కార్యక్రమాలు తీసుకుంటామని సీడీపీవో చెప్పారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న కలెక్టర్ రఘునందన్ రావు, సీడీపీవో

'క్షేత్ర పర్యటనలు..
శిక్షణ శాస్త్రవేత్తలకు ఎంతో ఉపయోగం'



సమావేశంలో మాట్లాడుతున్న వీకేజే రావు

కేశంపేట: నూతన వ్యవసాయ శిక్షణ శాస్త్రవేత్తలకు క్షేత్ర పర్యటనలు ఎంతగానో ఉపయోగపడతాయని జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ రాజేంద్రనగర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ వీకేజీ రావు అన్నారు. జాతీయ పరిశోధన మండలి నుంచి రాజేంద్రనగర్‌లో శిక్షణ పొందుతున్న వ్యవసాయ నూతన శాస్త్రవేత్తలు గురువారం కేశంపేట మండలం వేముల్‌నర్వలో క్షేత్ర పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా వేముల్‌నర్వ పంచాయతీ పరిధిలో ఉన్న బలిజరాళ్ల తండా, కంకరాళ్ల తండా, చౌదరిగూడెం, చింతకుంటపల్లిలలో శిక్షణ పొందుతున్న శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను వారు సాగుచేస్తున్న పైర్లను పరిశీలించారు. పది గ్రూపులుగా ఏర్పడిన శిక్షణ శాస్త్రవేత్తలు వివిధ అంశాల వారిగా నివేదికలు రూపొందించారు. కొందరు తహసీల్దార్ లావణ్యతో సమావేశమై మండలంలో ఉన్న భూముల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే సాగుకు అనుకూలమైన పొలాలు చిన్న, సన్నకారు రైతులు వారు సాగుచేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకున్నారు. ఎంపీడీవో పద్మజతో రైతుల జీవన స్థితిగతులపై తెలుసుకున్నారు. అనంతరం వేముల్‌నర్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు వీకేజే రావు శిక్షణ శాస్త్రవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో ఉండే రైతుల స్థితిగతులను అంచనా వేయాలని సూచించారు. వనరుల లబ్ది, వాటిని రైతులు ఏ విధంగా ఉపయోగించుకోవాలో సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. పరిశీలన అంశాలను క్లుప్తంగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శిక్షణ శాస్త్రవేత్తలు నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర చంద్రయ్య, ఎంపీటీసీ పోరండ్ల పద్మమ్మ, మండల వ్యయమ్మ, గోపాల్‌నాయక్, నారం కోఆర్డినేటర్లు డాక్టర్ రంజిత్‌కుమార్, డాక్టర్ సూర్య రాథోడ్, కేహెచ్ రావు, పీసీ మీన, అలోక్‌కుమార్, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ విజయ్, డాక్టర్ షేక్‌మీరా, డాక్టర్ బెజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇక్ఫాయ్ కళాశాలలో హరితహారం



మొక్కలు నాటుతున్న సీపీ సందీప్‌శాండిల్యా

శంకర్‌పల్లి: మొక్కలు నాటి పర్యావరణ హితానికి పాటు పడాలని సైబరాబాదు పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్యా పేర్కొన్నారు. దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ కళాశాలలో గురువారం జరిగిన హరితహార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కళాశాల ఉపకులపతి మహేందర్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు లేనిది మనిషి మనుగడ లేదని వివరించారు. రానురాను అడవులు అంతరించడం వల్ల పర్యావరణ సమతౌల్యం దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హరితహారం అనే బృహత్తర కార్యక్రమం ప్రవేశపెట్టిందని, ఈకార్యక్రమానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. పోలీసులు శాంతి భద్రతల నిర్వహణతో పాటుగా సామాజిక కార్యక్రమాలలో విరివిగా పాలుపంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, యువతీ యువకులు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం సూచించిన లక్ష్యాన్ని అధిగమించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో విద్యార్థులు పోలీసులకు సహకరించాలని కోరారు. అవాంచనీయ సంఘటనలు , రోడ్డు ప్రమాధాలు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. అసాంఘీక సంఘటనల ను అనిచివేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో శంషాభాద్ డీసీపీ పద్మజారెడ్డి, చేవెళ్ల ఏసీపీ శృతకీర్తి, సీఐ గురవయ్య, ఎస్సైలు క్రాంతికుమార్, శ్రీధర్‌రెడ్డి, రవికుమార్, మోహన్‌రెడ్డి ఉన్నారు.

ఓఆర్ఆర్ చుట్టూ సైకిల్ ట్రాక్

- మంత్రి కేటీఆర్ ఆదేశాలతో కొత్త ప్రతిపాదనలు
- నార్సింగ్-కొల్లూరు మార్గంలో సైకిల్ ట్రాక్
- క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టిన హెచ్ఎండీఏ అధికారులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మహానగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్ది... ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందిన నగరాల నిలిపేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ ఎప్పటికప్పుడు సరికొత్త ప్రణాళికలు రచిస్తోంది. మహానగరానికి మణిహారంలా మారిన ఔటర్ రింగు రోడ్డు చుట్టూ అంతర్జాతీయ ప్రమాణాలతో సైకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నగరంలో వాయి కాలుష్యం తీవ్రమవుతోంది. శివారు ప్రాంతాలు సైతం కాలుష్యం బారిన పడుతున్నాయి. దీంతో సైక్లింగ్‌ను ప్రోత్సహించేలా హెచ్ఎండీఏ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఔటర్ చుట్టు సైకిల్ ట్రాక్‌లను మీటరు, రెండు మీటర్ల వెడల్పుతో సైకిల్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తారు. వాహనాలు రాకుండా డివైడర్‌లు ఏర్పాటు చేస్తున్నారు. సైకిల్ సవారితో కాలుష్యానికి కొంత మేరకు చెక్ పెట్టడమే కాకుండా ఊబకాయం నుంచి కొంతమేర ఉపశమనం పొందే అవకాశం ఉంది. ముఖ్యంగా ఐటి కారిడార్ అయిన మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలకు దగ్గరలో ఏర్పాటు చేయడం వల్ల ఎక్కువ మందికి ఈ సైకిల్ ట్రాక్‌ను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు. ఈ మేరకు ప్రాథమికంగా సైకిల్ ట్రాక్‌కు అనువుగా ఉండే ప్రాంతాన్ని గుర్తించారు. నార్సింగి నుంచి కొల్లూరు వరకు 12 కి.మీ పొడవునా ఓఆర్ఆర్ రెండు వైపులా మొత్తం 24 కి.మీ మేర సైకిల్ ట్రాక్‌ను నిర్మించాలని ప్రతిపాదించారు. దీనికి సంబంధించి ఓఆర్ఆర్ ఇంజనీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సైకిల్ ట్రాక్ నిర్మాణంపై కసరత్తు చేస్తున్నారు.

గతేడాదే ఆలోచన..

ఔటర్ రింగు రోడ్డు చుట్టూ అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సైకిల్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని గతేడాది ఆలోచన చేశారు.ఐటీ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత హెచ్ఎండీ ఏకు వందల రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు చేశారు. ఇందులో భాగంగా ఔటర్ చుట్టూ సైకిల్ ట్రాక్‌ను నిర్మించాలని క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేశారు. సైక్లింగ్ పోటీలకు అనుగుణంగా, నిరంతరం సైకిళ్లను వినియోగించేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని భావించి నిధుల కొరత మూలంగా తాత్కాలికంగా ఆ ప్రతిపాదనను పక్కన పెట్టారు. తాజాగా మళ్లీ సైకిల్ ట్రాక్‌ను కొంత దూరమైనా నిర్మించాలని మంత్రి కేటీఆర్ ఇటీవల హెచ్ఎండీఏ అధికారులను ఆదేశించారు. ఈమేరకు హైదరాబాద్ గ్రోత్ కారిడార్ అధికారులు నార్సింగ్ నుంచి కొంపల్లి వరకు సైకిల్ ట్రాక్ ఏర్పాటు అనుకూలంగా ఉంటుందని గుర్తించారు. దీనికి అవసరమైన నిధులకు ఈసారి కొరత లేకపోవడంతో నిర్ణీత గడువులోగా సైకిల్ ట్రాక్‌ను నిర్మించాలే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ఈవెంట్లకు అనుకూలంగా..

హైదరాబాద్ మహానగరం చుట్టూ 158 కి.మీ మేర ఉన్న ఓఆర్ఆర్ చుట్టు ఒకేసారి సైకిల్ ట్రాక్‌ను ఏర్పాటు చేయడం కుదరని గతంలో నిర్వహించిన అధ్యయనంలో అధికారులు గుర్తించారు. ఐటీ కారిడార్‌కు దగ్గరలో ఉన్న ప్రాంతమైతే ఎంతో అనుకూలంగా ఉంటుందని, అక్కడ ఏర్పాటు చేయడం ఎంతో ప్రయోజనం ఉంటుందని గుర్తించారు. ఇప్పటికే ఐటీ కారిడార్‌లో తరచూ వివిధ రకాల ఈవెంట్లను నిర్వహిస్తున్నారు. రాహ్‌గిరి పేరుతో రోడ్లపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేసి చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా వారంతంలో కార్యక్రమాలు నిర్వహించారు. అలాంటి కార్యక్రమాలకు వేదికగా ఓఆర్ఆర్‌కు ఇరువైపులా నార్సింగి నుంచి కొంపల్లి వరకు నిర్మించే సైకిల్ ట్రాక్‌లో నిర్వహిస్తే నగర వాసులకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ పరిశీలన తర్వాత నిర్మాణం పనులు ప్రారంభిస్తామని అధికారులు పేర్కొంటున్నారు.



ఔటర్ రింగ్‌రోడ్డు

పది రోజుల్లో ఫైనల్

- కొత్త కలెక్టరేట్‌పై సీఎం, సీఎస్‌దే తుది నిర్ణయం
- పరిశీలనలో పలు స్థలాలు
- ఔటర్‌కు సమీపంలో స్థలం ఎంపిక

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) కొత్త కలెక్టరేట్ ఎక్కడా? అనేది త్వరలో తేలిపోనుంది. వారం పది రోజుల్లో దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. కొత్త కలెక్టరేట్ ఏర్పాటు విషయంలో అధికార పార్టీ నేతలు రెండుగా చీలిపోయిన సంగతి తెలిసిందే. కలెక్టరేట్‌ను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలంటే తమ ప్రాంతంలో ఏర్పాటుచేయాలని నేతలు పట్టుబడుతున్న విషయం తెలిసిందే. మెజార్టీ నేతలు ఇటీవల సీఎస్ ఎస్పీసింగ్‌ను కలిసి రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల్లో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందచేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నేతృత్వంలో చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సచివాలచంలో సీఎస్‌ను కలిశారు. కలెక్టరేట్ ఏర్పాటుకు శంషాబాద్ లేదా రాజేంద్రనగర్ అనుకూలమని ఈ రెండు ప్రాంతాల్లో ప్రధానరహదారులకు సమీపంలో ఎక్కడైనా కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు వీరంతా సంతకాలు చేసి సీఎస్‌కు లేఖ అందచేశారు. అయితే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తమ నియోజకవర్గ ప్రాంతాల్లో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ఎమ్మెల్యేలు తుక్కుగూడ, లేదా బొంగులూరు ప్రాంతాల్లో కలెక్టరేట్ ఏర్పాటు చేయాలని పట్టుబడుతున్నారు. దీంతో ఈ పంచాయతీ మళ్లీ సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లింది. వారం పది రోజుల్లో దీనిపై స్పషత వస్తుందని ఉన్నతాధికారవర్గాలు తెలిపాయి. ఇదిలా ఉంటే రాజేంద్రనగర్ బుద్వేల్‌తో పాటు బెంగుళూరు హైవేకు ఆనుకుని ఉన్న ఔషధ మొక్కల పెంపకం కేంద్రం, మామిడిపల్లి, తుక్కుగూడ, రావిర్యాల రైస్ హబ్ కేంద్ర స్థలాలు ప్రభుత్వ పరిశీనలలో ఉన్నాయి.

తాగునీటి కోసం మేడిపల్లి వాసుల ఆందోళన



ధర్నా చేస్తున్న మేడిపల్లి వాసులు

యాచారం : తాగునీటి ఎద్దడి తీర్చాలని కోరుతూ రంగారెడ్డిజిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామస్థులు గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. సీఐతో సర్పంచ్ వాగ్వివాదం చేసుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకున్నది. 9 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడిపల్లిలో బొడ్రాయి పండగ చేయాలని గురువారం గ్రామపెద్దలు గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో చర్చించారు. తాగునీరు లేక జనం తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. వచ్చే ఏడాది చేసుకుందాం, తొందరేమొచ్చిందని కొంతమంది గ్రామపెద్దలు తీర్మానించారు. తాగునీటి సమస్య తీర్చడం కోసం అధికారులతో మాట్లాడి తీర్చుకుందామని సర్పంచ్ గ్రామస్థులకు వివరించారు. నజ్దిక్‌సింగారంలో గొర్రెల పంపిణీకి ఎమ్మెల్యే వస్తున్నట్లు సర్పంచ్‌కు సమాచారమందింది. నజ్దిక్‌సింగారం వెళ్లకుండా ఎమ్మెల్యేను అడ్డుకోవడం కోసం ఖాళీ బిందెలతో సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైటాయించారు. ఎమ్మెల్యే వస్తున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదని సీఐ చంద్రకుమార్ సర్పంచ్ బాషకు వివరించారు. పక్కన కూర్చొని మాట్లాడితే సమస్య తీరుతుందని సీఐ చెప్పడంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగింది. నన్ను కొడతావా కొట్టు అంటూ సర్పంచ్ బాష సీఐతో వాదనకు దిగడంతో ఇరువురి మధ్య వాగ్వివాదం జరిగింది. నన్ను కొట్టినా సరే నాకు నీళ్లు ముఖ్యమని సర్పంచ్ సీఐతో వాదనపెట్టుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. ఎమ్మెల్యే వచ్చే సమయంలో సీఐ చంద్రకుమార్ సమయస్ఫూర్తితో కొంత మంది ఆందోళనకారులను పక్కకు తప్పించి ఎమ్మెల్యే వెళ్లడం కోసం దారి క్లియర్ చేశారు. ఇదిలా ఉండగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకు మేడిపల్లి గ్రామానికి చెందిన 9మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని సీఐ ఆంధ్రజ్యోతితో చెప్పారు.

సర్పంచ్ తీరు దారుణం: ఎమ్మెల్యే

మేడిపల్లి గ్రామానికి జడ్పీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డిని రప్పించి 40 లక్షల నిదులు ఇచ్చాం. టెండర్లు పిలిచి త్వరలో పనులు జరుగాతాయి. తాగునీటి కోసం తాను టాప్‌ప్రయార్టీగా నిధులు ఇస్తుంటే ఇదేంటి అని మేడిపల్లి ఘటనపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. పంచాయతీ నిధులు దేనికి ఖర్చు చేశారు. రోడ్డుపైకి వచ్చి లొల్లి చేస్తే నీళ్లొస్తాయా అంటూ అసహనం వ్యక్తం చేశారు. నీటి సమస్య ఉందని తనకు చెబితే తీరుస్తాననని ఎమ్మెల్యే చెప్పారు.

ఊట్‌పల్లిలో డ్రైనేజీ పనులు ప్రారంభం

శంషాబాద్‌రూరల్: మండల పరిధిలోని ఊట్‌పల్లి భవానీ నగర్ కాలనీలో బుధవారం స్థానిక సర్పంచ్ కొం డా శేఖర్‌గౌడ్ వార్డు సభ్యులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పను లకు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాల నుంచి భవానీ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పెండింగ్‌లో ఉంది. అయితే దాతల సహకారం, గ్రామస్థుల సహకారం తో రూ.11 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారం భించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు సురేందర్,కె.శ్రీనివాస్, జగన్, పాండు, అమరేందర్‌గౌడ్, రాజు, మనోహర్‌గౌడ్, సక్కుబాయి, సిద్ధులు, నాయకులు దేవానంద్‌గౌడ్, కొండా ప్రవీణ్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క కార్యాలయం తరలినా

ముందుండి అడ్డుకుంటా..

● ఎమ్మెల్యేకు నాయకుల వినతి



ఎమ్మెల్యే తీగలకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్యకర్తలు

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం లో ఉండవలసిన, కావాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు కందుకూరు మండలానికి తరలి వెళ్తే ముందుండి అడ్డుకుంటామని మహేశ్వరం మండలానికి చెందిన టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ, సీపీఎం, బీఎస్పీలకు చెందిన మండల అధ్యక్షులతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. ఈ సంద ర్భంగా పార్టీలకతీతంగా నాయకులు మహేశ్వరం ఎమ్మెల్యే తీగలకృష్ణారెడ్డిని కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 1982 లో పంచాయతీ సమితిగా ఉన్న మహేశ్వరం తదనంతర కాలంలో అసెంబ్లీ కేంద్రంగా ఏర్పడిందని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు విశా లమైన స్థలం ఉండగా ఇక్కడ కార్యాలయాలు ఏర్పా టు చేయకుండా కందుకూరు మండలానికి తరలిం చడం ఎంత వరకు సమంజసమని ఎమ్మెల్యేకు వివ రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తీగల మాట్లా డుతూ మహేశ్వరం నుంచి ప్రభుత్వకార్యాలయాలు కందుకూరుకు తరలివెల్లకుండా చూస్తానని మండల నాయకులు, ప్రజలు ఎవరు కూడా ఎలాంటి ఆందోళ నకు గురికావద్దన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను నియోజకవర్గం కేంద్రంలోనే ఉండే విధంగా మంత్రి కేటీఆర్‌తో చర్చించనున్నట్లు తీగల మహేశ్వరం నాయ కులకు హామీని చ్చారు. అదే విధంగా మహేశ్వరం నుంచి ఏ ఒక్క కార్యాలయం కూడా కందు కూరుకు తరలి వెళ్లదని అలా జరిగితే మహేశ్వరం నాయకులు, ప్రజలకుముందు ఎమ్మెల్యే గా నేనే ముందుంటానన్నారు. ఎమ్మె ల్యేను కలిసిన వారిలో మహే శ్వరం జడ్పీటీసీ ఈశ్వర్‌నాయక్, మండల వైస్‌ఎంపిపి మునగపా టి స్వప్నవీన్, సర్పంచ్ ఆనందం, టీఆర్ఎస్ మండలాధ్య క్షుడు హన్మగళ్ల చంద్రయ్య, కాంగ్రెస్ అధ్యక్షుడు శివమూర్తి, బీజే పీ అధ్యక్షుడు పోతర్లసుదర్ వన్‌యాదవ్, సీపీఎం మం డల కార్యదర్శి అలువాల రవికుమార్, టీడీపీ మండల అ ధ్యక్షుడు కెజ చంద్రయ్య, వైఎస్ఆర్ అధ్యక్షుడు చెరుకు శ్రీనువాస్, శ్రీవిగంగ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షు లు కూనయాదయ్య, ఎం.నవీన్, నాయకులు ఎం.ఎ.సమీర్, ఎ.మోహన్‌రెడ్డి ఉన్నారు.

'వర్గీకరణ సాధించే వరకు

ఉద్యమం ఆగదు'



దీక్షలో మాట్లాడుతున్న జిల్లా అధికార ప్రతినిధి రవి

మహేశ్వరం : వర్గీకరణ సాధించే వరకు ఎమ్మార్పీఎస్ తలపెట్టిన ఉద్యమాలను ఆపేది లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ అన్నారు. మహేశ్వరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న రిలే నిరాహారదీక్ష గురువారం మూడో రోజుకు చేరు కుంది. కార్యక్రమంలో రాకేష్, గణేష్, ప్రశాంత్, జంగయ్య, గణేష్, మనో హర్, సందీప్, యాదగిరి, శ్రీకాంత్, పవన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మైనారిటీ శ్మశాన వాటిక స్థలం అప్పగింత



పెద్దషాపూర్‌లో మైనారిటీ లతో రెవెన్యూ అధికారులు

శంషాబాద్‌రూరల్: మండల పరిధిలోని పెద షాపూర్‌లో మైనా రిటీలకుశ్మశాన వాటిక లేక ముస్లింలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. అప్పట్లో మైనార్టీలు 2013లో అప్పటి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అప్పటి నుంచి అధికారులు శ్మశాన వాటిక స్థలాన్ని గురించే పనిలో పడ్డారు. అయితే సర్వేనం 366లో ఎకర 17 గుంటలు గురించారు. దీంతో బుధవారం రెవెన్యూ అధికారులు సర్వే చేసి కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ టౌన్ అధ్యక్షుడు మహ్మద్ తాజ్‌బాబా ఆధ్వర్యంలో మైనార్టీలకు శ్మశాన వాటిక స్థలం అప్పగించారు. తహసీల్దార్ సురేష్‌కుమార్ వచ్చిన తరువాత శ్మశాన వాటిక స్థలాన్ని అప్పగించడం చాల సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హైమ్మద్ హుస్సేన్, మహ్మద్ ఖాజాపాషా, మజీద్ పాషా, సయ్యద్‌జావిద్, ఫకీర్ పాషా, బషీర్, అమేద్, ఖలీమ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



రిలేనిరాహార దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శంషాబాద్: మండల కేంద్రం శంషాబాద్‌లో ఎమ్మాపీఎస్ నాయకులు పార్లమెంటులో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని చేస్తున్న రిలేనిరాహార దీక్ష గురువారం నాటికి మూడోరోజుకు చేరు కుంది. ఈ సందర్భంగా ఆ సంస్థ నాయకులు మదిలేటి మాట్లా డుతూ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షకు ఎంపీటీసీ అర వింద్, సునిల్, కృష్ణసాయి సంఘీభావం తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల ఇన్‌చార్జి కే.శంకర్‌రావు సత్యం, రమేష్, నర్సిం హ, జంగయ్య, ఆర్. నర్సింహ, రాజు, బాబు పాల్గొన్నారు.

సదస్సులతోనే రెవెన్యూ సమస్యల పరిష్కారం

● డీఆర్వో భవానిశంకర్



బాధితురాలి నుంచి అర్జీ స్వీకరిస్తున్న డీఆర్వో

కందుకూరు: గ్రామాల్లో మిగిలి ఉన్న రెవె న్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడా నికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లు ఎంతో దోహదపడతాయని డీఆర్వో జె.భ వాణి శంకర్ అన్నారు. గురువారం మండల తహసీల్దార్ పి.క్రిష్ణకుమార్ ఆధ్వర్యంలో మం డలం పరిధిలోని అన్నోజిగూడ, తిమ్మాయిపల్లి, మీర్ఖాన్‌పేట గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భాగంగా అన్నోజిగూడ గ్రామంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో భూ సమస్య లపై అధికారులను గ్రామాల్లోకి పంపి అక్కడిక క్కడే పరిష్కరించాలని సదస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల పరిధిలోని అన్నోజిగూడ రెవెన్యూలో ఉన్న కొద్దిపాటి భూములు అన్యాక్రాంతం అయినట్లు వెంటని సర్వే చేయాలని గ్రామస్థులు అడిగిన వెంటనే డీఆర్వో భవాణి శంకర్ స్పందిస్తూ ఈ రెవె న్యూలో మొత్తం 34 సర్వే నెంబర్లు ఉన్నట్లు అందులో 136 ఎకరాల భూములు ఉన్నట్లు స్థానిక రెవెన్యూ అధికారుల ద్వారా తెలుసు కున్న అనంతరం మాట్లాడారు. మూడు రెవెన్యూ గ్రామాల్లో 17 అర్జీలు వచ్చినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో గూడూరు, మీర్ఖాన్ పేట గ్రామాల సర్పంచ్‌లు కాకి ఇందిరదశరథ, డి.నర్సింహ, ఎంపీటీసీ ఇ.సత్తయ్య ఆర్ఐలు జంగయ్య, బాలకిషన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

డివిజన్‌స్థాయి కార్యాలయాల ఏర్పాటుకు నిర్లక్ష్యం తగదు

● ఐకాస మండల చైర్మన్ జనార్దన్‌రెడ్డి

కందుకూరు: కందుకూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో డివిజన్ స్థాయి కార్యాలయాలను ఏర్పా టుకు చేయడంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తు న్నట్లు మండల ఐకాస చైర్మన్ బొక్క జనార్దన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన జిల్లాల పునర్ విభజ నలో భాగంగా కందుకూరు మండలాలన్ని రెవెన్యూ డివిజన్‌ను మంజూరు చేసిన పాలకులు సంవత్సర కాలం గడుస్తున్న డివిజన్ స్థాయి కార్యాలయాలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదన్నారు.కందుకూరులో ఆర్డీవో కార్యాలయం ఉన్నప్పటికి డివిజన్ స్థాయి కార్యాలయాలు నగరంలోనే ఉన్న వాటిని ఇక్కడకు తరలించకుండా చోద్యం చూస్తున్నట్లు ఆరోపించారు. రెండు నియోజకవర్గాల ప్రజలకు అనుగూనంగా ఉన్న కందుకూరు మండల కేంద్రంలో డివిజన్ స్థాయి కార్యా లయాలను ఏర్పాటు చేయకుండా కొందరు రాజకీయ నాయకులు స్వార్థంతో నిరసనలు తెలుపడం విడ్డూ రంగా ఉందన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పార్కసిటికి ఇక్కడే ఏర్పాటు చేస్తున్న విష యం నిరసన తెలుపుతున్న నాయకులకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. ప్రజల బాగోగులు పట్టించు కునే అధికార పార్టీ నాయకులు డివిజన్ కేంద్రంలో అన్ని కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి పనిచే యాలని డిమాండ్ చేశారు. ఇక్కడ డివిజన్ కార్యాల యాలను ఏర్పాటు చేయడం వలన కడ్తాల్, ఆమన గల్లు, తలకొండపల్లి, మహేశ్వరం, బాలాపురం, స రూ ర్‌నగర్ మండలాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతం దని అన్నారు. కందుకూరులో డివిజన్ కార్యాలయా లను ఏర్పాటు చేయడానికి అడ్డు పడుతున్న నాయ కులు మహేశ్వరంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటుకు పోరాడాలని దీనికి అన్ని మండలాల ప్రజలు సహకరిస్తారన్నారు.

'హక్కుల కోసం మహిళలు ఏకం కావాలి'

మహేశ్వరం: మహిళల హక్కుల సాధనకు మహిళలందరు ఏకం కావాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నీరటి అనురాధ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐద్వా మండల కమిటీ సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ దేశంలో హక్కుల సాధనకోసం కమిటీలు వేసుకొని పోరాటాలు చేస్తున్నారని అదే తరహాలో మహిళలు కూడా హక్కుల సాధనకు కమిటీలు వేసుకొని పోరాటాలు చేయాలన్నారు.

మండల ఐద్వా కమిటీ

మండల ఐద్వా కమిటీ అధ్యక్షురాలుగా బాల నాగేంద్ర, ప్రధానకార్య దర్శిగా అలువాల రేణుక సభ్యులుగా కవిత, జుమాని, మహమ్మాది, సుశీల, మైబున్నీసా, శివలీల, అనూష, మంజుల, మమత లను ఎన్ను కున్నట్లు తెలిపారు.

'దైవచింతనను అలవర్చుకోవాలి'

కొందుర్గు: ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్‌పటేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతన పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా రెండోరోజు మండపారాధన, సకల దేవతాహ్వానము కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మయ్యగౌడ్, యాదగిరి, నర్సింలు, గోపాల్, శ్రీనివాస్, వేణుగోపాల్, అశోక్‌గౌడ్, నరేష్ పాల్గొన్నారు.


యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు



ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి

మంజుల, సర్పంచ్, పర్వతాపూర్

కొందుర్గు: గ్రామంలో చేసిన అభివృద్ధి, సమస్యల పరిష్కారం, విద్యాభివృద్ధి, తదితర అంశాలపై పర్వతాపూర్ సర్పంచ్ మంగన్నగారి మంజులతో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

ప్ర: గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందా?

జ: గ్రామంలో తాగునీటి సమస్య లేదు. ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో పాటు గ్రామ పంచాయతీ నిధులతో ఆరు బోర్లు వేయించగా వాటిలో మూడు పనిచేస్తున్నాయి.

ప్ర: గ్రామంలో విద్యుత్ సమస్య తీరిందా?

జ: విద్యుత్ సమస్య నివారణ కోసం గ్రామంలో అదనంగా 25కేవీ మూడు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయించాం. కొత్తగా 50 విద్యుత్ స్తంభాలను వేయించి వాటికి ఎల్ఈడీ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించాం.

ప్ర: గ్రామాభివృద్ధికి ఎన్ని నిధులు ఖర్చుచేశారు?

జ: గ్రామాభివృద్ధికి దాదాపు 15లక్షల నిధులు ఖర్చుచేశాం. మురుగు కాల్వలు, సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణం చేశాం.

ఆదమరిస్తే.. అంతే

- జేపీ దర్గా వద్ద ప్రమాదభరితంగా సీసీ రోడ్డు
- రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు


సీసీ రోడ్డు మధ్యలో ప్రమాదభరితంగా ఉన్న డివైడర్

కొత్తూర్: ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులో గల హజరత్ జహంగీర్‌పీర్ దర్గా వద్ద ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు డివైడర్ గోతులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. అలాగే సీసీ రోడ్డు నిర్మాణంతో పక్కకు జరపాల్సిన విద్యుత్ స్థంబాలు రోడ్డు మధ్యలో ఉండడంతో వాహనచోదకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు నెలల కిత్రం దర్గా ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయడానికి గోతులను వదిలి వేశారు. నిర్మాణం చేపట్టి మూడు నెలలు కావస్తున్నా.. డివైడర్లు ఏర్పాటు చేయకపోవడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనచోదకులు డివైడర్ గోతుల్లో పడుతూ క్షతగాత్రులవుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్తున్నారు. దర్గాకు వేలాది మంది భక్తులు వస్తుండడంతో దర్గా ప్రాంతం రద్దీగా ఉంటుంది. డివైడర్ గోతులు, రోడ్డు మధ్యలో ఉన్న స్తంబాలతో భక్తులు అనేక ఇబ్బందులకు గురైతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డివైడర్లు ఏర్పాటు చేసి, రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను తొలగించాలని స్థానికలు, భక్తులు కోరుతున్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠమైనవి

- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


చిన్నారికి తినిపిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్ టౌన్: బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠమని ప్రతి తల్లివిధిగా ముర్రుపాలు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సూచించారు. గురువారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని షాద్‌నగర్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించాల్సిన బాధ్యత అంగన్‌వాడీలపై ఉందన్నారు. తల్లిపాలతోనే పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర, సీడీపీవో నాగమణి, డా.చందునాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హేమజాక్షి, విజయలక్ష్మీ, రమాదేవి, లవకుమారి పాల్గొన్నారు.

'విమోచన దినాన్ని అధికారంగా నిర్వహించాలి'

చౌదరిగూడ: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పిన కేసీఆర్ నేడు ఎంఐఎంకు భయపడి ఆ విషయాన్ని పూర్తిగా మరిచిపోయారని తెలిపారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కోనేరి శ్రీనివాస్, నాయకులు కుర్మయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

విద్యార్థినులకు ప్రత్యేక కిట్ల పంపిణీ

షాద్‌నగర్ అర్బన్: బీబీజీ బంగారుతల్లి చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహకారంతో షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు గురువారం ప్రత్యేక కిట్లను పంపిణీ చేశారు. సినీ ఆర్టిస్టు ప్రదీప్ ఈ కార్యక్రానికి హాజరై ఆడపిల్లలకు కిట్లను అందజేశారు. అదేవిధంగా బిల్డింగ్‌బ్లాక్స్ సంస్థ నూతనంగా ఏర్పాటు చేసిన చారిట్రబుల్ ట్రస్టు ద్వారా అందించిన కిట్లలో విద్యార్థినులకు అవసరమయ్యే బ్యాగు, అద్దం, రిబ్బన్లు, సబ్బులు తదితర వస్తువులు ఉంటాయని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్‌బ్లాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ ఫణి, నిర్మాణ సంస్థ సీఈవో మయూర్, పాఠశాల హెచ్ఎం శివకుమార్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్‌గౌడ్, తెలంగాణా జాగృతి నాయకుడు సత్యనారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కిట్లు అందుకున్న విద్యార్థినులతో సినీ ఆర్టిస్టు ప్రదీప్

అసత్య ఆరోపణలు మానుకోవాలి

- రజక సంఘం నాయకుల డిమాండ్

నందిగామ: టీఆర్ఎస్ నాయకుడు వీర్లపల్లి శంకర్‌పై గత కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాటిని వెంటనే వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని మండల రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో రజక సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర్లపల్లి శంకర్ ఎదుగుదలను తట్టుకోలేక, ప్రజల్లో ఆయనకున్న అభిమానాన్ని ఓర్చుకోలేక ఆయనకు సంబంధంలేని విషయాల్లోకి లాగి ఆరోపణలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బాల్‌రాజ్, బంటు, రాంబాబు, యాదయ్య, వీరయ్య, రవి, శివాజీ, శంకర్, సిద్ధు పాల్గొన్నారు.

మహేశ్వరంలో 'ఖేల్ భారత్'

కేశంపేట: మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 5, 6 తేదీల్లో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఖేల్ భారత్ క్రీడలను నిర్వహిస్తున్నారని మండల యువ మోర్చ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌గౌడ్ గురువారం తెలిపారు. ఆసక్తి గల యువతీ, యువకులు, క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

ఆట వస్తువుల పంపిణీ

చౌదరిగూడ: పెద్ద ఎల్కిచర్ల ప్రాథమిక పాఠశాలకు గురువారం షాద్‌నగర్ లయన్స్ క్లబ్ స్టార్స్ అధ్యక్షుడు ఎం.మురళీ ఆట వస్తువులను అందించారు. బీజేపీ నేత శ్రీవర్ధన్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలో విద్యతో పాటు ఆటలు కూడా అవసరమని, అందుకే ఆట వస్తువులు అందిస్తున్నట్లు లయన్స్ క్లబ్ రీజనల్ సెక్రెటరీ నారాయణ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ హెచ్ఎం రూపారాణి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ భూపాలచారి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు సామూహిక 'వరలక్ష్మీ వ్రతం'

చౌదరిగూడ: మండల కేంద్రంలోని మాణిక్యప్రభు మందిర ఆవరణలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లుగా చౌదరిగూడ గ్రామ దర్మ జాగరణ సమితి సభ్యులు తెలిపారు. వ్రతంలో పాల్గొనే మహిళలు కావాల్సిన వస్తువులను వెంట తెచ్చుకోవాలని వారు కోరారు. కార్యక్రమానికి తెలంగాణ సేవాభారతి సహప్రాంత కార్యదర్శి జయప్రదదేవి వస్తునట్లు వారు తెలిపారు.

'రాజకీయాలకు అతీతంగా..

సమస్యల పరిష్కారం'


డ్రిల్లింగ్ పనులు ప్రారంభిస్తున్న గుడుపల్లి శ్రీనివాస్

షాద్‌నగర్‌రూరల్: రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను అంచలంచెలుగా పరిష్కారిస్తానని టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు గుడుపల్లి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో బుధవారం మంచినీటి బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. నియోజకవర్గంలో చేపడుతున్న పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా బోరు వేయిస్తునట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధానకార్యదర్శి కక్కునూరి వెంకటేశ్‌గుప్త, శ్రీనన్న యువసేన నాయకులు రమేష్, పాండు, భాస్కర్, రాజు, శ్యామ్, ప్రశాంత్, రవి, సవాళ్ల రాజు, ప్రవీణ్ తదితరలు పాల్గొన్నారు.

'క్రీడల్లో యువత పాల్గొనాలి'

నందిగామ: భారతీయ జనతాపార్టీ యువమోర్చ ఆధ్వర్యంలో ఈనెల 5, 6వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో ఖేల్ భారత్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని బీజేవైఎం మండల అధ్యక్షుడు సురేష్‌గౌడ్ తెలిపారు. ఆసక్తి గల యువతీ యువకులు క్రీడల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు హాజరై విజేతలకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.

'వర్గీకరణ సాధించే వరకు పోరాటం ఆగదు'

షాద్‌నగర్ అర్బన్: ఎస్సీవర్గీకరణ సాధించే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బుర్ర రాంచంద్రయ్య వెల్లడించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం మూడో రోజుకు చేరుకుంది. ఆయన మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాల్‌రాజ్, నర్సింహులు లక్ష్మయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నందిగామలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. గురువారం దీక్షలో అశోక్, యాదయ్య, లక్ష్మయ్య, అంజయ్య, రాములు, కలమ్మ పాల్గొన్నారు.

ముట్పూరు ప్రాథమిక పాఠశాలకు 200 లీటర్ల మినీ వాటర్ ట్యాంకును వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు మురళీధర్ సహకారంతో గురువారం అందజేశారు. కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, రాంమోహన్, రూపాదేవి, కవిత, శంకర్, శ్రీనివాస్, యశ్వంత్, సత్యనారాయణ, మోహన్, నందకిశోర్, రజిత, హెచ్ఎం మోహన్‌రావు పాల్గొన్నారు. - కొందుర్గు



అలరించిన అన్నమయ్య కీర్తనలు

షాద్‌నగర్ అర్బన్: తిరుమల తిరుపతి దేవాస్థానం, హిందూ ధర్మపరిషత్ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట దేవాలయంలో అన్నమాచార్య కళాకారులతో గురువారం నిర్వహించిన అన్నమయ్య కీర్తనలు, హనుమంతుడి చరిత్ర, గోవిందనామ మహిమ హరికథలు అలరించాయి. శ్రావణమాసం సందర్భంగా ఈ మాసంలో షాద్‌నగర్ పరిసరాల్లో కార్యక్రమాలను చేపడుతున్నట్లు అన్నమయ్య కీర్తనల బృందం గాయకులు తులసీబాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలీపూర్ మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, హరికథకులు శ్రీనివాసులు, వేణుగోపాలకృష్ణ, గోపాల్, ఆలయ అర్చకుడు రఘుపతిరావు, రాఘవేంద్రచారి, నర్సింహులు, శివపార్వతి, రమ, నర్సింహులు తదితరలు పాల్గొన్నారు.



పట్టణంలోని నెహ్రూనగర్ హనుమాన్ దేవాలయ ఆవరణలో విష్ణు సహస్రనామ భక్తమండలి ఆధ్వర్యంలో గురువారం విష్ణుసహస్రనామ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణానికి చెందిన దాతలు స్వరాజ్‌బాబు, శ్రీశైలం, రాఘవరావు, గోవర్ధన్‌ల ఆర్థిక సహకారంతో 1,150 పుస్తకాలు ప్రచురించి ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తిమండలి అధ్యక్ష కార్యదర్శులు హన్మంత్‌రాజు, స్వరాజ్‌బాబు, సభ్యులు శ్రీలత, సరస్వతి, అనంతలక్ష్మీ, గీతాదేవి, రమేష్, పాండురంగం, మాణిక్యం, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. - షాద్‌నగర్ టౌన్

వరలక్ష్మీ.. నమోస్తుతే..



- బంగారు నాణేలను పూజించడం ఆనవాయితీ
- నూతన వధూవరులకు కానుకల సమర్పణ
- భారీగా పెరిగిన పూలు, పండ్ల ధరలు

వికారాబాద్ ఫీచర్స్ : హిందూ సాంప్రదాయం ప్రకారం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో వరలక్ష్మీ వ్రతం అత్యంత విశిష్టమైనది. ప్రతి ఏటా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందువచ్చే శుక్రవారం రోజున(2వ శుక్రవారం) వరలక్ష్మీ వ్రతాలను ఆచరించడం తరతరాలుగా ఓ ఆచారంగా కొనసాగుతోంది. సకల సంపదలకు మూలమైన లక్ష్మీదేవికి మరో రూపంగా





నేడు వరలక్ష్మీ వ్రతం

భావించే వరలక్ష్మీ అమ్మవారిని కోరిన వరాలిచ్చే దేవతగా భక్తులు అభివర్ణిస్తారు. ఈ రోజున మహిళలు తెల్లవారుజామునే తలస్నానాలుచేసి మడి, ఆచారాలను విధిగా పాటించి కొత్త దుస్తులను ధరిస్తారు. ఇళ్లను రంగవల్లులతో అందంగా అలంకరిస్తారు. చేతులకు పసుపు పచ్చని రంగులో ఉండే కంకణధారణ చేస్తారు. ఇళ్లల్లో అమ్మవారి వెండి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హిస్తారు. తీయని వంటకాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. నేడు వరలక్ష్మీ వ్రతం జరుపుకుంటున్న నేపథ్యంలో ఆంధ్ర జ్యోతి ప్రత్యేక కథనం...

నూతన వధూవరులకు కానుకల సమర్పణ

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే మహిళలు ఆ రోజున కొత్తగా పెళ్లైన నూతన వధూవరులను ఇళ్లకు పిలిచి వారికి కానుకలు, స్వీట్లు సమర్పిస్తారు. దీనిని ఓ ప్రత్యేకతగా చెప్పవచ్చు. సాయంత్రం పొరుగింటి మహిళలను పిలిచి తాంబూలం ఇస్తారు. అనంతరం మహిళలంతా కలిసి అమ్మవారిని స్తుతిస్తూ మంగళహారతి పాటలు పాడతారు.

బంగారు నాణేలకు పూజలు

వరలక్ష్మీ వ్రతం నిర్వహణకు ఏర్పాటు చేసిన పూజా మండపంలో పండుగ రోజు స్థోమత కలిగినవారు బంగారు నాణేలను, కొత్త చీరలను ఉంచి పూజలు నిర్వహిస్తారు. అమ్మవారిని సువర్ణ రూపంలో పూజిస్తే ఇంట్లో సుఖ, సంతోషాలు విలసిల్లుతాయని, సిరి సంపదలు తులతూగుతాయని భక్తుల విశ్వాసం. అయితే చుక్కలను అంటుతున్న బంగారం ధరలు మధ్యతరగతి, సామాన్యుల కుటుంబాల ప్రజలకు భారంగా మారాయి. మార్కెట్‌లో ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.2,700 నుంచి రూ.3000 వరకు పలుకుతోంది. అణా ఎత్తు రూపు రూ.2,200 నుంచి రూ.2,400 వరకు పలుకుతోంది. ధరలు ఇంత భారీ స్థాయిలో ఉండడంతో వరలక్ష్మీ వ్రతం రోజు బంగారు నాణేలను పూజించడం కష్టసాధ్యంగా మారింది. అయితే కొందరు మాత్రం అణా రూపులను పక్కనపెట్టి అర్థణా, కాణీ ఎత్తులపై ఆధారపడుతున్నారు. వీటి ధరలు వరుసగా రూ.1300, రూ.650 వరకు ఉన్నాయి.

దుకాణాల్లో సందడి

వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళలు అవసరమైన సామాగ్రి కొనుగోళ్లలో బిజీగా మారారు. దీంతో పట్టణాలు, నగరాలు తేడా లేకుండా అన్నిచోట్లా కూడా గురువారం సంబంధిత దుకాణాలన్నీ కిటకిటలాడాయి. బంగారు, నగలు, వస్త్ర దుకాణాలతోపాటు కిరాణా షాపులు, పూలు, పండ్ల దుకాణాలకు గిరాకీ బాగా పెరిగింది. పండుగ దగ్గర పడడంతో అందరూ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

సుడిగుండంలో సూడాన్ విద్యార్థులు


- అక్కడ సంక్షోభం.. ఇక్కడ క్షోభ
- ఖండాలు దాటివచ్చిన దక్షిణ సూడాన్ విద్యార్థుల యాతన
- ఆర్థిక ఇబ్బందులతో సతమతం
- రాష్ట్ర ప్రభుత్వ సాయంతో ముందుకు



ఇబ్రహీంపట్నం : ఉన్నత చదువుల కోసం దేశం విడిచి భారత్‌కు వచ్చి చదువుతున్న దక్షిణ సూడాన్‌కు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ దేశంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభం వారి పాలిట శాపంగా మారింది. ఖండాలు దాటి వచ్చిన విద్యార్థులు ఇపుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతున్నారు. ఇబ్రహీంపట్నం గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న విదేశీ విద్యార్థుల దీనగాథ తెలిసి రాష్ట్ర ప్రభుత్వం కనికరించింది. కష్టాల్లో ఉన్న ఈ విద్యార్థులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొంత సహాయం చేసింది. ఆరు నెలలపాటు ఒక్కో విద్యార్థికి 5వేల రూపాయల చొప్పున 63మంది విద్యార్థులకు అందచేసింది. వారి భవిష్యత్తును కాపాడేందుకు ఆర్థిక సహాయాన్ని అందించింది. అయితే తరువాత పరిస్థితి ఏమిటో తెలియక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు ఇక్కడ చదువు కొనసాగించలేక చదువు వదిలి వెళ్లలేక క్షోభను అనుభవిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నంలోని గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలో 63మంది దక్షిణ సూడాన్ విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 39మంది ఇంజనీరింగ్ చదువుతుండగా 24మంది బీ ఫార్మసీ చదువుతున్నారు. వీరి చదువులకయ్యే ఫీజులతోపాటు ఉపకార వేతనాలు చెల్లించేందుకు అక్కడ సూడాన్ ప్రభుత్వం అంగీకరించడంతో వీరంతా ఇక్కడ చదువుకునేందుకు కేంద్రం నుంచి అనుమతి లభించింది. అయితే తొలి ఏడాది వీరికి అక్కడ ప్రభుత్వం నుంచి సక్రమంగానే ఫీజులు అందాయి. ఇటీవల దక్షిణ సూడాన్ దేశంలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల కారణంగా ప్రభుత్వం కుప్పకూలింది. అంతర్ యుద్ధాలు తలెత్తడంతో ఆ దేశం తీవ్ర సంక్షోభంలో ఉంది. దీంతో ఈ విద్యార్థులకు సహాయం ఆగిపోయింది. ఆరు నెలలుగా దక్షిణ సూడాన్ ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకరంగా మారింది. అందరికీ ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు. ఇంత ఇబ్బందులు పడుతున్నా ఈ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతున్నారు. వీరు చదువులతోపాటు క్రీడలు, ఇతర అంశాల్లో కూడా మంచి నైపుణ్యం చూపుతున్నారు. విద్యార్థుల హాజరుశాతం, మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉండడంతో 'కోవా' అనే స్వచ్ఛంద సంస్థ వీరి ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లింది. వారి భవిష్యత్తుకు ఆటంకం కలగకుండా చూడాలని కోరింది. దీంతో ప్రభుత్వం వీరందరికీ నెలసరి ఖర్చుల కోసం నెలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించేందుకు అంగీకరించింది. సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆరునెలలపాటు ఒక్కో విద్యార్థికి రూ. 30వేల చొప్పున మొత్తం రూ.18.90లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మొత్తాన్ని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి గత నెల 19వ తేదీన రంగారెడ్డి కలెక్టరేట్‌లో చెక్‌రూపంలో విద్యార్థులకు అందచేశారు. మరో ఆరు నెలల తర్వాత వీరి చదువుల సామర్థ్యాన్నిబట్టి వీరికి మరో విడతగా ఆర్థికసాయం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. సూడాన్‌లో యూనివర్సిటీలు, కళాశాలలున్నా నాణ్యమైన విద్యకోసం ఇక్కడకు వచ్చి అనుకోని ఇబ్బందుల వల్ల కష్టాలు పడుతున్న తమను ఆదుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి తాము జీవితాంతం రుణపడి ఉంటామని విద్యార్థులు చెబుతున్నారు. ఇపుడు భారతదేశంపై తమకు మరింత గౌరవం పెరిగిందని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ విద్యాసంస్థల్లో సూడాన్‌తోపాటు ఉగాండా, సోమాలియా, ఆఫ్ఘనిస్తాన్, యెమెన్, బూటాన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 200మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. మిగిలిన వారంతా తమ సొంత ఖర్చులతో ఇక్కడ విద్యను అభ్యసిస్తుండగా సూడాన్ విద్యార్థులు మాత్రమే అక్కడి ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువులు కొనసాగిస్తున్నారు. ఇక్కడ కళాశాల యాజమాన్యం కూడా విద్యార్థుల పరిస్థితి అర్థం చేసుకుని చదువులకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది.

ఆటల్లో రాణిస్తున్నారు..


వీరు చదువుల్లో మంచి పలితాలు చూపడమేగాక ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్‌లో బాగా రాణిస్తున్నారు. ఇటీవల ఇంటర్ ఆఫ్రికన్ ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొని వీరు రన్నర్‌ప్‌గా నిలిచారు. ఈ ప్రాంతంలో జరిగే ఇంటర్ కాలేజ్ టోర్నమెంటుల్లో వీరు తప్పనిసరిగా ఆడుతున్నారు. వీరు కళాశాలలో జిమ్‌ను బాగా వాడుకుంటారు. పాటల పోటీల్లోనైతే మహా ఇష్టంగా పాల్గొంటారు. మనం తీసుకునే ఆహారమే తీసుకుంటున్నా కారం తక్కువగా తింటారు. వీరికోసం భోజనం సపరేటుగా వండుతున్నారు.



ప్రభుత్వ సాయం మరువలేం..

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సహకారం ఎప్పటికీ మర్చిపోలేం. పరిస్థితులు బాగాలేని కారణంగా ఇక్కడకు వచ్చి చదువులు కొనసాగిస్తున్నాం. కళాశాలలో కూడా ఏ లోటు రాకుండా చూసుకుంటున్నారు. ఓ రకంగా చెప్పాలంటే అన్నీ మరిచిపోయి మా పనులు మేము చేసుకుంటున్నాం.

- సైమన్ రుఫీనో, సివిల్ ఇంజనీరింగ్ మూడో సంవత్సరం



చెడు అలవాట్లకు దూరం..

మద్యం, సిగరెట్ లాంటి వాటికి దూరంగా ఉంటున్నాం. ఈ మధ్యకాలంలో డ్రగ్స్, గంజాయి అని వింటున్నాం. వీటితో కొందరు జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. ఇక్కడ మాకు మేమే ఆంక్షలు విధించుకుని ఉంటున్నాం. వచ్చింది చదువుల కోసం. వీటిని పూర్తి చేసుకుని స్వదేశానికి వెళ్తామేగాని మాకు ఇంకేం వద్దు.


- మైఖేల్‌జెరా, బీ పార్మసీ మూడో సంవత్సరం



ఇక్కడ మంచి వాతావరణంలో చదువులు

ఇక్కడ మంచి వాతావరణంలో చదువులు కొనసాగిస్తున్నాం. ఇండియాతోపాటు ఇతర దేశస్థులైన విద్యార్థులతో మమేకమై ఉంటున్నాం. మాకు వేరే ఆలోచన లేకుండా ఇక్కడకు ఎందుకొచ్చామనేదే ముఖ్యం. ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నాం.

- బోరిన్‌జునొన్, బీటెక్ మూడో సంవత్సరం



చదువుల్లో ప్రతిభ చూపుతున్నారు

సౌత్ సూడాన్ విద్యార్థులు చదువుల్లో మంచి నైపుణ్యం చూపుతున్నారు. అక్కడ దేశ ఆర్థిక పరిస్థితి దిగజారడంతో స్కాలర్‌షిప్‌లు విడుదల చేయలేకపోతుంది. ఇదే విషయం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి వి.కె.సింగ్ దృష్టికి తీసుకెళ్లాం. అక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొంత ఆర్థికసాయం చేసింది.

- ఎల్.నటరాజన్, గురునానక్ విద్యాసంస్థల డైరక్టర్

ఆనవాయితే ఆయువుగా

- భక్తి ప్రపత్తులతో పండగలు జరుపుకుంటున్న గిరిజనులు
- ధనిక పేద తారతమ్యం లేకుండా జరపడం వీరి సంప్రదాయం

యాచారం: ప్రతి ఏటా శ్రావణ మాసంలో గిరిజనులు ఎంతో వైభవంగ తుల్జాభవాని, సద్గురుసేవాలాల్‌ల సంబరాలను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. యాచారం మండలంలోని నక్కగుట్టతండా, బొల్లిగుట్టతండా, నీలిపోచమ్మతండా, ఎనెకిందితండా, మర్లకుంటతండా, మంగలిగడ్డ తండా, మంథన్‌గౌడ్, శ్రీమంతగూడ, నూన్‌సావ్‌తండా, తక్కళ్లపల్లితండా, కొత్తపల్లితండా, ఎర్రగొల్లతండా, వేపపురి తండా, నల్లవెల్లితండాలున్నాయి.

సీత్లపండగ..

సీత్ల పండగ పురస్కరించుకొని గిరిజనులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. అమ్మవారికి ప్రత్యేక పూజ చేస్తారు. జొన్నలతో వండిన నైవేద్యం అమ్మ వారికి సమర్పిస్తారు. కుల దేవత ముందు రకరకాల వంటకాలను పెట్టి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలను వంటలపై నుంచి దాటిస్తారు. పెళ్లికాని యువతులు అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం తండాలో కుల పెద్దల ఆధ్వర్యంలో తమ ఆచారసంప్రదాయాలకు సంబంధించిన పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ జల్సా చేస్తారు. కేవలం భక్తి పాటలతో తండా వాసులను మురిపిస్తారు. తండావాసులంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కొలుస్తూ పాటలు పాడుతూ ఆటలాడడం పండగ ప్రత్యేకత.

మెరమ్మ..

మెరమ్మ పండగ సందర్భంగా కులదేవతకు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయం నుంచి సాయంత్రం దాక పూజలు చేస్తారు. బెల్లంతో వండిన అన్నాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. సేవాభయ్యాకు నైవేద్యం సమర్పించి అమ్మవారిని కొలుస్తారు.


సీత్ల పండగ ఉత్సవంలో పాల్గొన్న మహిళలు

తీజ్..

తీజ్ పండగ సందర్భంగా గిరిజనులు చెట్టుకింద తుల్జాభవాని మాత విగ్రహం ప్రతిష్ఠించి అమ్మవారికి మొలకలు నైవేద్యం సమర్పిస్తారు. 9రోజుల పాటు ఈపండగ చేసుకుంటారు. మొలకలను తమ సమీప బంధువులకు, కుటుంబీకుల జేబుల్లో వేసి సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడ్ని వేడుకుంటారు. తమ జేబుల్లో ఉన్న మొలకలను ఎంతో పవిత్రమైన ప్రదేశాల్లో పెట్టి అమ్మవారిని కొలుస్తారు. ఈ సందర్భంగా వివాహం కాని యువతులు తమకు వివాహం కావాలని కోరుతూ అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేస్తారు.

ఇక మేరమ్మ, జగదాంబ, ముత్యాలమ్మ, తుల్జాభవాని, సద్గురుసేవాలాల్‌కు తమ ఆచార సాంప్రదాయం ప్రకారంగా రకరకాల జెండాలు చేతపట్టి ఎంతో పవిత్రంగా నెయ్యి, వెన్న, బెల్లంతో తయారు చేసిన బోనాన్ని అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పిస్తారు. అమ్మవారికి బోనం సమర్పించే ముందు తండా వాసులంతా తెచ్చిన రకరకాల జెండాలను కులదేవత ముందు బిగించి తమ కష్టాలు తీర్చమని కులదేవతను వేడుకోవడం ఆనవాయితీ. పండగకు ముందు ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారంతా వారు వచ్చే వాహనాలకు జెండాలు కట్టి తమకు ఎలాంటి అరిష్టాలు రాకుండా చూడమని వేడుకోవడం వీరి ఆనవాయితీ. అనంతరం రకరకాల వంటలతో తెచ్చిన బోనాన్ని నైవేద్యంగ అమ్మవార్లకు సమర్పించే ముందు బోనాలను సామూహికంగా అమ్మవారి ముందు పెడతారు. అనంతరం మహిళలంతా మూకుమ్మడిగా మోకాళ్లపై నిలబడి తమ కష్టాలు తీర్చమని, తండా వాసులకు సుఖసంతోషాలు కల్గించాలని అమ్మవార్లను కొలుస్తారు. కాగా బోనాలను తమ శిరస్సున ధరించే ముందు మహిళలు కుల ఆచారం ప్రకారంగా గిరిజనులు గవ్వలతో తయారు చేసిన ప్రత్యేక దుస్తులను తలపై పెట్టుకొని దానిపై బోనం పెట్టుకొని బోనాలను అమ్మవారికి సమర్పించడం కోసం ఊరేగింపుగా అమ్మవారి దేవాలయం వద్దకెళ్లి సమర్పించడం వీరి ఆచారం. గిరిజనుల మత గురువు సేవాలాల్‌మహరాజ్ విగ్రహాన్ని రంగారెడ్డి జిల్లాలో మొదటిసారిగా నక్కగుట్టతండాలో ఈ ఏడాది కొత్తగా ఆయనకు గుడి కట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఆయన జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ ఏడాది నక్కగుట్టతండాలో ప్రతిష్టించి వారం రోజుల పాటు యజ్ఞహోమాదులు చేయడంతో పాటు అభిషేకాదులు చేశారు. కాగా తొలకరి వానలు కురియగానే ఆవులు, గేదెలకు ప్రత్యేక అలంకరిస్తారు. ముందు గోమాతకు పూజలు చేసి పుష్కలంగా పంటలు పండాలని, తమ అరిష్టాలు తీర్చమని కులదేవతలకు మొక్కుతారు. వీరు తమ పశువులకు కూడా హర్య, అర్జున, పాండ్య, భీమా, మెర్యా, పుల్యా, లచ్చి, గౌళీ అని రకరకాల పశువులకు పెడతారు. అవే పేర్లతో వాటిని పిలుస్తారు. ఇది గిరిజనుల ఆచారంగ చెబుతారు.


సీత్ల ఉత్సవంలో..


కులదేవత తుల్జాభవాని మాత


ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

ఆచార సంప్రదాయలు పాటిస్తాం



ఆచార సంప్రదాయాలను పాటిస్తాం, ఆచారం ప్రకారంగా బోనాలు సమర్పిస్తాం. ఇందులో ధనిక పేద అనే తేడాలేకుండా అంతా సోదర భావంతో ఉండి అమ్మవార్లను కొలుస్తాం. ఇక్కడ ఒకటి చెప్పాలి. కేవలం మా కష్టాలు తీర్చమని అమ్మవారికి కొలవడంకాకుండా తండా వాసులంతా సుఖంగా ఉండేలా కాపాడు కులదేవతను వేడుకోవడం మాఆచారం.

- రమావత్‌జ్యోతినాయక్, యాచారం ఎంపీపీ

ఆపదలో ఉన్నా వారికి సాయం



మా ఆచారం ప్రకారంగా కులదేవతకు ఎంతో భక్తి ప్రపత్తులతో పూజలు చేస్తాం. మా పండగల సమయంలో పేదోడు ఆపదలో ఉన్నా వారికి ఆర్థికంగా సాయమందించి ఆదుకుంటాం. బోనాల పండగ సందర్భంగా తండా వాసులను సుఖసంతోషాలతో ఉంచాలని వేడుకోవడం ఆనవాయితీ. ఇక దసరా పండగ సందర్భంగా పేదలకు మావంతుగా సాయమందిస్తాం.

- వర్త్యావత్‌రాజునాయక్, నందివనపర్తి సర్పంచ్

అంతా మా ఇష్టం

- మూసీ ప్రధాన కాలువకు ఇష్టానుసారంగా పైపులు ● వృథాగా పోతున్న నీరు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండలంలోని ఏదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులోకి వచ్చే నారాయణరావు చానెల్ ప్రధాన కాలువకు ఇష్టానుసారంగా తవ్వకాలు చేపట్టి నీటిని వృథా చేస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేడిపల్లి మండలంలోని ఫీర్జాదీగూడ వద్ద మూసీనదిపై నిర్మించిన అనకట్ట (నారాయణరావు కత్వ) నుంచి ఘట్‌కేసర్ మండలానికి సాగునీరు అందుతుంది. దాదాపు 15 కిలోమీటర్ల వరకు ప్రవహించే ఈ కాలువ ద్వారా ఏదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులోకి మూసీ నీరు చేరుతుంది. ఈ 15 మీటర్లలలో కచవానిసింగారం, ముత్వేలిగూడ, ప్రతాప్‌సింగారం, మక్తా, సాధత్‌అలీగూడ, వెంకటాపూర్, తెనూగూడెం, ఏదులాబాద్ గ్రామాలలోని పొలాలకు సాగునీరు అందిస్తుంది. ప్రధానంగా నీరు కత్వల ద్వారా పొలాలకు సాగునీరు చేరుతుంది. ప్రధాన కాలువకు ఇటీవల పైపులు వేసి నీటిని కిందికి మళ్లిస్తున్నారు. దీంతో ఎక్కువ నీరు వృథాగా పోయి చివర ఉన్న పొలాలకు నీరు అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని గ్రామాలలో 50 శాతం వరిసాగు చేస్తుండగా మరో 50 శాతం పశుగ్రాసమైన గిన్ని గడ్డిని సాగుచేస్తున్నారు. తెనుగూడెం సమీపంలోని కుమ్మరికుంట నుంచి ఏదులాబాద్ చెరువులోకి అలాగేచుట్టు కాలువకు నీరందించే ప్రధాన కాలువకు ఘణాపూర్ రెవెన్యూలో పాతపైపులైను నుంచి నీరు సరిపోను లేదని ఓ గిన్ని గడ్డి కాంట్రాక్టర్ కింది నుంచి కొత్తగా పైపులైను వేయడంతో నీరు పెద్ద ఎత్తున వృథాగా పోతుందని రైతులు వాపోతున్నారు. వృథాగా పోతున్న మూసీనీరు కొర్రెముల రెవెన్యూలో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌ను ముచెంత్తడంతో ఫంక్షన్ హాల్ నిర్వహకుడు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 60 ఏకరాలలో గడ్డి పొలాలు పారి నీరంత వృథాగా పోయి తిరిగి మూసీలో కలుస్తున్నాయి. కొర్రెముల రెవెన్యూలో ఉన్న ఫంక్షన్‌హాల్‌లోకి మూసీ మురికి చేరి పరిసరాలు కలుషితం అవుతున్నాయని ఫంక్షన్ హాల్ యజమాని రమేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రైతులు అవసరమైన మేరకు నీటిని వాడుకోని ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని అయన నీటి పారుదల శాక అధికారులను కోరారు. ఈ విషయమై నీటిపారుదలశాఖ ఏఈ నివేదితను వివరణ అడగగా గతంలో ఉన్న పైపుల నుంచి కిందికి తగినంత నీరు రాకపోవడంతోనే కొద్ది దూరంలోనే మరోలైను వేశారని తెలిపారు. ఫంక్షన్‌హాల్‌లోకి చేరిన మూసీనీటిని పరిశీలించానని సదరు గడ్డి కాంట్రాక్టరును విచారించి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.


ఫంక్షన్ హాల్‌లోకి చేరిన నీరు


మూసీ ప్రధాన కాలువ

ఇష్టానుసారంగా పైపుల ద్వారా నీటి మళ్లింపు



ఏదులాబాద్ చెరువుకు నీరందించే మూసీ ప్రధాన కాల్వను ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి పైపులు వేస్తున్నారు. దీంతో నీరు అవసరానికి మించి కిందికి వెళ్లి నీరంత వృథాగా పోతున్నాయి. కాల్వకు ఇష్టం వచ్చినట్లు తవ్వకాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలి.

- నానావత్ సురేష్ నాయక్, గ్రామస్థుడు ఫకీర్‌టెక్యా

What is Composite Cash Credit?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsory Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
NABARD
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. What is "Notice deposit"?
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. What is "Scheduled commercial Bank"?
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS					
		9) d	14) b	19) a	24) a
1) a	5) e	10) d	15) e	20) a	25) b
2) e	6) a	11) b	16) a	21) e	26) b
